నిజం మా నైజం...!

RNI NO:TELTEL/2022/81794

# వాస్తవ తెలంగాణ


VASTHAVA TELANGANA DAILY

తెలుగు దినపత్రిక

PUBLISHED FROM: TELANGANA & ANDHRAPRADESH

www.vasthavatelangana.com | ఎడిటర్ : చింతల రామకృష్ణ | సంపుటి: 5 | సంచిక: 01 | మంగళవారం, 02 జూన్ 2026 | పేజీలు - 8 | వెల : 3/-

వాస్తవ తెలంగాణ
విలేఖరులు కావలెను
call:8499902850




# వరమా.. శాపమా!

## రైతు డిస్కమ్‌పై ఉత్కంఠ

అప్పులతో కొత్త డిస్కమ్ మనుగడ సాధ్యమేనా..
మూడో డిస్కమ్ ఏర్పాటుతో ప్రయోజనాలేంటి
రైతులకు ఉచిత విద్యుత్ లేకుండా చేస్తారా?..
విద్యుత్ రంగాన్ని ప్రైవేటుపరం చేయడానికా
తక్కువ సిబ్బందితో మెరుగైన పనితీరు సాధ్యామా..
బీఆర్ఎస్ పార్టీ ఎందుకు అభ్యంతరం చెబుతోంది
ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి బెట్టుగా ఎందుకున్నారు?..
సామాన్యుల మదిలో మెదిలే ప్రశ్నలకు సమాధానమేదీ

5

కాళేశ్వరం
మిషన్ భగీరథ
హైదరాబాద్ వాటర్ బోర్డు వంటి కీలక పథకాలు

29 లక్షల రైతు కనెక్షన్లు.. ₹72 వేల కోట్ల భారం.. ఉచిత విద్యుత్ భవిష్యత్తుపైచర్చ.. తెలంగాణ ప్రభుత్వం ఏర్పాటు చేస్తున్న రైతు డిస్కమ్ ఇప్పుడు రాష్ట్ర రాజకీయాల్లోనే కాకుండా విద్యుత్ రంగంలోనూ ప్రధాన చర్చగా మారింది. తెలంగాణ రాష్ట్రంలో మూడో విద్యుత్ పంపిణీ సంస్థగా తెలంగాణ రైతు పవర్ డిస్ట్రిబ్యూషన్ కంపెనీ లిమిటెడ్ (TGRPDCL) ఏర్పాటవుతోంది. జూన్ 2వ తేదీన తెలంగాణ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా దీన్ని కార్యాచరణలోకి తీసుకురావాలని ప్రభుత్వం లక్ష్యంగా పెట్టుకుంది. వ్యవసాయ విద్యుత్ సరఫరాను ప్రత్యేకంగా నిర్వహించేందుకు ఏర్పాటు చేస్తున్న ఈ సంస్థపై ప్రభుత్వం, ప్రతిపక్షాలు, విద్యుత్ ఉద్యోగ సంఘాలు భిన్నాభిప్రాయాలు వ్యక్తం చేస్తున్నాయి.

రైతు డిస్కమ్‌పై జరుగుతున్న చర్చ చివరికి మూడు ప్రధాన ప్రశ్నల చుట్టూనే తిరుగుతోంది. ఉచిత విద్యుత్ నిజంగానే కొనసాగుతుందా? ₹72 వేల కోట్ల బాధ్యతలతో కొత్త సంస్థ ఆర్థికంగా నిలదొక్కుకోగలదా? ప్రత్యేక డిస్కమ్ వల్ల రైతులకు నిజంగా మెరుగైన సేవలు అందుతాయా? ఈ ప్రశ్నలకు మాత్రం ప్రభుత్వం నుంచి స్పష్టమైన సమాధానాలు రావడం లేదు. ప్రభుత్వం దీన్ని విద్యుత్ రంగ సంస్కరణగా ప్రచారం చేస్తుండగా.. ప్రతిపక్షాలు మాత్రం ఉచిత విద్యుత్‌కు ముప్పుగా అభివర్ణిస్తున్నాయి. రైతు డిస్కమ్ విజయవంతమైతే దేశవ్యాప్తంగా ఆదర్శ మోడల్‌గా నిలిచే అవకాశం ఉందనే వాదనలు వినిపిస్తున్నాయి. అంతేకాకుండా తెలంగాణ విద్యుత్ రంగానికి కొత్త సవాళ్లు తెచ్చిపెట్టే ప్రమాదం కూడా ఉందన్న చర్చ జరుగుతోంది. అందుకే రైతు డిస్కమ్ భవిష్యత్తు ఇప్పుడు తెలంగాణ రాజకీయాలు, ఆర్థిక వ్యవస్థ, రైతు సంక్షేమ విధానాలకు కీలక పరీక్షగా మారిందని అనలిస్టులు స్పష్టం చేస్తున్నారు.

వాస్తవ తెలంగాణ

# ఏం జరుగుతుంది?



**హైదరాబాద్: వాస్తవ తెలంగాణ** రాష్ట్రంలో పాలన ఎలా సాగుతుందని కాంగ్రెస్ పార్టీ జాతీయ అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గే ఆరా తీశారు. హైదరాబాద్ మీదుగా గుల్బర్గా వెళ్తూ .. శంషాబాద్ విమానాశ్రయానికి వచ్చిన ఖర్గే రాష్ట్ర కాంగ్రెస్ నాయకులు కలిశారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, మంత్రులు ఉత్తమ్ కుమార్ రెడ్డి, శ్రీహరి, టీపీసీసీ అధ్యక్షుడు మహేశ్ కుమార్ గౌడ్, రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ వ్యవహారాల ఇన్‌ఛార్జి మీనాక్షి నటరాజన్ తదితరులు.. ఆప్యాయంగా స్వాగతం పలికారు. ఈ సందర్భంగా రాష్ట్ర రాజకీయాల గురించి వాకబు చేశారు., పార్టీ బలోపేతానికి నేతలు కృషి చేయాలని ఈ సందర్భంగా ఖర్గే సూచించినట్టు సమాచారం.

# అది రైతుల మెడకు ఉరిపెట్టే డిస్కం : కేటీఆర్



**హైదరాబాద్ : వాస్తవ తెలంగాణ** రైతు డిస్కం పేరుతో సిఎం రేవంత్‌రెడ్డి కొత్త నాటకం ఆడుతున్నారని, అది రైతుల మెడకు ఉరిపెట్టే డిస్కం అని బిఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ విమర్శించారు. ఆదివారం జరిగిన సికింద్రాబాద్ కంటోన్మెంట్ నియోజకవర్గ బిఆర్ఎస్ ముఖ్య కార్యకర్తల సమావేశంలో ఆయన ఈ వ్యాఖ్యలు చేశారు. ఆయన మాట్లాడారు. రేవంత్‌రెడ్డి గతంలో సాగుకు రోజుకు 3 గంటల విద్యుత్ చాలన్నారని, ఇప్పుడు మాటమార్చి రైతు డిస్కం ఏర్పాటు చేస్తామంటున్నారని అన్నారు. అది రైతు మెడకు ఉరి పెట్టే డిస్కం అని మండిపడ్డారు. కంటోన్మెంట్ ఉప ఎన్నిక సమయంలో స్థానికంగా ఆరు వేల ఇళ్లు కట్టిస్తామన్నారని, ఇప్పటివరకు ఆరు ఇళ్లు అయినా నిర్మించారా అని ప్రశ్నించారు. రేవంత్ రెడ్డి 420 హామీలను అమలు చేసి చూపించాలని అన్నారు. కేసీఆర్ అప్పులు చేసి సంక్షేమ, అభివృద్ధి పథకాలు అమలు చేశారని, రూ.4 లక్షల కోట్ల అప్పులు చేసిన రేవంత్‌రెడ్డి రాష్ట్రానికి ఏం చేశారో చెప్పాలని నిలదీశారు.

# బస్ డిపో పనులను వేగవంతం చేసి త్వరలోనే ప్రారంభిస్తాం

**పెద్దపల్లి :వాస్తవ తెలంగాణ** పెద్దపల్లి జిల్లా కేంద్రంలో ఏర్పాటు చేయనున్న ఆర్టీసీ బస్ డిపో పనులను వేగవంతం చేసి త్వరలోనే ప్రారంభించేందుకు చర్యలు తీసుకుంటున్నామని రోడ్డు రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ తెలిపారు. పెద్దపల్లి జిల్లా కేంద్రంలోని ప్రతిపాదిత బస్‌డిపో స్థలాన్ని ఐటీ, పరిశ్రమలు శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు, ప్రభుత్వ విప్ విజయరమణారావుతో కలిసి ఆదివారం మంత్రి పొన్నం ప్రభాకర్ పరిశీలించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ.. స్థానిక ఎమ్మెల్యే, ప్రభుత్వ విప్ విజయరమణారావు, సీనియర్ మంత్రి శ్రీధర్‌బాబు విజ్ఞప్తి మేరకు ముఖ్యమంత్రి పెద్దపల్లికి ఆర్టీసీ బస్ డిపోను మంజూరు చేశారని తెలిపారు. బస్ డిపో పనులు కొంత ఆలస్యమైనప్పటికీ ప్రస్తుతం వాటిని వేగవంతం చేసి త్వరలో ప్రారంభించేందుకు చర్యలు చేపట్టామని చెప్పారు. గ్రామీణ ప్రాంతాలకు బస్సు కనెక్టివిటీని మరింత మెరుగుపరిచే దిశగా చర్యలు తీసుకుంటున్నామని, మహిళలకు ఉచిత బస్సు ప్రయాణ సౌకర్యం అమల్లోకి వచ్చిన తర్వాత గ్రామాలకు ఆర్టీసీ బస్సులు నడపాలనే డిమాండ్ పెరిగిందని అన్నారు. ప్రజల అవసరాలకు అనుగుణంగా కొత్త ఆర్టీసీ బస్సుల కొనుగోలు ప్రక్రియ కూడా కొనసాగుతోందని తెలిపారు. ప్రజా రవాణా వ్యవస్థలో ఆర్టీసని మరింత బలోపేతం చేసేందుకు ప్రభుత్వం కృషి చేస్తుందని అన్నారు. ఆర్టీసీ కార్మికులకు సంబంధించిన అన్ని సమస్యల పరిష్కారానికి ప్రభుత్వం కట్టుబడి ఉందని తెలిపారు. కార్మికులకు ఉన్న అపోహలను తొలగించుకోవాలని సూచించారు. ఉప ముఖ్యమంత్రి నాయకత్వంలో



ఐదుగురు మంత్రులు, సీనియర్ అధికారులు, 40 మంది ఆర్టీసీ ప్రతినిధులతో చర్చలు జరిపి కార్మికులకు 11 శాతం పీఆర్సీ మంజూరు చేసినట్టు తెలిపారు. ఆర్టీసీ గుర్తింపు కార్మిక సంఘ ఎన్నికలు త్వరలో నిర్వహించనున్నామని, ఎన్నికైన ప్రతినిధులతో చర్చించి భవిష్యత్తులో ఆర్టీసీ విలీన ప్రక్రియను చేపట్టనున్నట్టు స్పష్టం చేశారు. విలీన ప్రక్రియలో ఎలాంటి వివాదాలు, అడ్డంకులు తలెత్తకుండా అన్ని జాగ్రత్తలు తీసుకుంటున్నామని కార్మికులు అనవసర ఆందోళన చెందొద్దని తెలిపారు. ఈ కార్యక్రమంలో సంబంధిత అధికారులు, ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.

# జావీద్ కుటుంబానికి అండగా ఉంటాం

**ఖమ్మం: వాస్తవ తెలంగాణ** కాంగ్రెస్ పార్టీ నాయకులు మహమ్మద్ జావీద్ అందించిన సేవలు ఎప్పటికీ మర్చిపోలేమని మంత్రులు తుమ్మల నాగేశ్వరరావు, పొంగులేటి శ్రీనివాసరెడ్డి, పీసీసీ చీఫ్ మహేశ్ కుమార్ గౌడ్, పార్టీ రాష్ట్ర వ్యవహారాల ఇన్‌చార్జి మీనాక్షి నటరాజన్, ఎంపీ రఘురాం రెడ్డి అన్నారు. ఇటీవల రోడ్డు ప్రమాదంలో మృతిచెందిన ఖమ్మం నగర కమిటీ మాజీ అధ్యక్షులు మహమ్మద్ జావీద్ సంతాప సభను ఖమ్మం వైఎస్సార్ నగర్ సమీపంలోని రెడ్ హిల్స్ లోని జావీద్ స్వగృహంలో నిర్వహించారు. ఈ సభకు వారంతా హాజరై నివాళులర్పించారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ.. రాజకీయాల్లో నైతిక విలువలు పాటించిన వ్యక్తి జావీద్ అని అన్నారు. జావీద్ ను ఆనాటి బీఆర్ఎస్ పార్టీ ఎంతో ఇబ్బంది పెట్టిందని తెలిపారు. జావీద్ వ్యాపారాల్లో నష్టం వచ్చేలా చేసిందని, అయినా వాటన్నింటిని ధైర్యంగా ఎదుర్కొన్నారని గుర్తుచేశారు. జూన్ లో జావీద్ కు పదవి రావాల్సి ఉందని, సన్మాన సభ జరగాల్సిన స్థలంలో సంతాప సభ నిర్వహించాల్సి వస్తోందని అనుకోలేదన్నారు. రాజకీయ హామీగా కాకుండా భవిష్యత్ లో జావీద్ కుటుంబానికి, ఆయన అనుచరులకు తప్పకుండా న్యాయం చేస్తామన్నారు. ఈ సభలో ప్రభుత్వ సలహాదారులు వి. హనుమంతరావు, కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షులు నూతి సత్యనారాయణ గౌడ్, రాష్ట్ర విత్తన గిడ్డంగుల సంస్థ చైర్మెన్ రాయల నాగేశ్వరరావు, మువ్వా విజయ్ బాబు, కొండబాల కోటేశ్వరరావు, బాలసాని లక్ష్మీ నారాయణ, సుడా చైర్మెన్ పువ్వాళ్ళ దుర్గా ప్రసాద్, సంబాని చంద్రశేఖర్, రామ్ రెడ్డి గోపాల్ రెడ్డి, మానుకొండ రాధా కిషోర్, రాష్ట్ర నాయకులు తదితరులు పాల్గొని నివాళులర్పించారు.




# సంక్షేమంలో సింగరేణి సరికొత్త అధ్యాయం

- కార్మిక కుటుంబాలకు రక్షణ కవచం రూ. కోటి ప్రమాద బీమా
- సహజ మరణానికి రూ.10 నుంచి రూ.15 లక్షలు
- ఇప్పటి వరకు 45 కుటుంబాలకు రూ.41 కోట్ల సొమ్ము చెల్లింపు

2



# జిల్లా స్థాయి వక్తృత్వ వ్యాసరచన పోటీలు

**నదాశివపేట వాన్తవ తెలంగాణ న్యూన్** సంగారెడ్డి జిల్లా తార ప్రభుత్వ కళాశాలరాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న 99 రోజుల ప్రజాపాలనబి ప్రగతి ప్రణాళికలో భాగంగా పొల్యూషన్ కంట్రోల్ బోర్డ్ ఆధ్వర్యంలో జిల్లా స్థాయి వకృత్వ, వ్యాసరచన పోటీలను ఈనెల మూడవ తేదీన తారా కళాశాలలో నిర్వహించడం జరుగుతుందని కళాశాల ప్రిన్సిపల్ ప్రొఫెసర్ ప్రవీణ మరియు జిల్లా పొల్యూషన్ కంట్రోల్ బోర్డ్ అధికారి ఎన్. విజయలక్ష్మి ఒక సంయుక్త ప్రకటనలో తెలిపినారు. విద్యార్థులలో పర్యావరణము దాని ప్రాధాన్యత,కాలుష్య నివారణ,ప్లాస్టిక్ వాడక నిషేధము వంటి వాటిపై అవగాహన కల్పించడానికి 99 రోజుల ప్రజా పాలనబి ప్రగతి ప్రణాళిక లో భాగంగా పొల్యూషన్ కంట్రోల్ బోర్డు ఆధ్వర్యంలో జిల్లా స్థాయిలో ఇంటర్మీడియట్ మరియు డిగ్రీ విద్యార్థులకు వకృత్వ, వ్యాసరచన పోటీలను తారా కళాశాలలో ఈనెల మూడవ తేదీ ఉదయము 10 గంటలకు నిర్వహించడం జరుగుతుందని కళాశాల ప్రిన్సిపల్ ప్రొఫెసర్ ప్రవీణ మరియు జిల్లా పొల్యూషన్ కంట్రోల్ బోర్డ్ అధికారి మరియు జిల్లా పర్యావరణ ఇంజనీర్ ఎన్ విజయలక్ష్మి తెలిపినారు.



ఈ పోటీలలో జిల్లాలోని ఇంటర్మీడియట్ మరియు డిగ్రీ కళాశాలలో చదివే ఎవరైనా పాల్గొనుటకు అవకాశం ఉందని తెలిపినారు. ఈ పోటీలలో వ్యాసరచనకు సంబంధించి సాలిడ్ వేస్ట్ మేనేజ్మెంట్బి సిటిజన్స్ రెస్పాన్సిబిలిటీ ( ఘన వ్యర్థాల నిర్వహణబి పౌరుల బాధ్యత) అనే అంశముపై ఉంటుందని తెలిపినారు. అదేవిధంగా వకృత్వానికి సంబంధించి "రోల్ ఆఫ్ యూత్ ఇన్ బ్యానింగ్ సింగిల్ యూస్ ప్లాస్టిక్"( సింగిల్ యూస్ ప్లాస్టిక్ నివారణలో యువత పాత్ర) అనే అంశంపై ఉంటుందని తెలిపినారు. జిల్లాస్థాయి లో నిర్వహించే ఈ పోటీలలో పాల్గొన్న విజేతలకు ప్రథమ, ద్వితీయ, తృతీయ బహుమతులతో పాటు సర్టిఫికెట్ ప్రధానము చేయడం జరుగుతుందని పేర్కొన్నారు. పొల్యూషన్ కంట్రోల్ బోర్డ్ ఆధ్వర్యంలో జరిగే ఈ జిల్లాస్థాయి వకృత్వ, వ్యాసరచన పోటీలలో జిల్లాలోని ఇంటర్మీడియట్ మరియు డిగ్రీ కళాశాలలో కళాశాలలో చదివే విద్యార్థులందరూ పాల్గొనవచ్చునని పేర్కొన్నారు. ఈ పోటీలు ఈనెల మూడవ తేదీ ఉదయము 10 గంటలకు తారా కళాశాలలో జరుగుతాయని పేర్కొన్నారు. ఏవైనా సందేహాలు ఉంటే 9441069020 ను సంప్రదించాలని పేర్కొన్నారు.

# సదాశివపేట సీనియర్ బిజెపిక నాయకులు వేణుమాధవ్ రాజీనామా



**సదాశివపేట వాస్తవ తెలంగాణ న్యూస్** సంగారెడ్డి జిల్లా సదాశివపేట పట్టణ చెందినభారతీయ జనతా పార్టీ క్రియాశీల సభ్యత్వానికి ఆ పార్టీ రాష్ట్ర నాయకులు నెమలికొండ వేణుమాధవ్ రాజీనామా సమర్పించారు. ఈ సందర్భంగా వేణుమాధవ్ బిజెపి రాజీనామా చేసినట్టు ఆదివారం నాడు ఒక ప్రకటనలో తెలిపారు. గడిచిన పది సంవత్సరాలుగా భారతీయ జనతా పార్టీలో రాష్ట్ర కార్యవర్గ సభ్యునిగా, ముషీరాబాద్, కామారెడ్డి నియోజకవర్గాల ఇన్చార్జిగా, బండి సంజయ్ చేపట్టిన ప్రజా సంగ్రామ యాత్ర రాష్ట్ర మీడియా కోఆర్డినేటర్ గా నెమలికొండ వేణుమాధవ్ పార్టీకి సేవలు అందించారు. త్వరలోనే తన రాజకీయ భవిష్యత్తు కార్యక్రమాలను వెల్లడిస్తానని వేణుమాధవ్ ఈ సందర్భంగా తెలిపారు. గడిచిన పది సంవత్సరాల బిజెపి సమయంలో తనకు సహకరించిన బిజెపి రాష్ట్ర అధ్యక్షులు డాక్టర్ లక్ష్మణ్, బండి సంజయ్, రామచంద్రరావు, పార్లమెంటు సభ్యులు రఘునందన్ రావులకు నెమలికొండ వేణుమాధవ్ ధన్యవాదాలు తెలిపారు. ఆర్ఎస్ఎస్, హిందు వాహిని నేపథ్యం కలిగిన నెమలికొండ వేణుమాధవ్ బిజెపికి రాజీనామా చేయడం రాజకీయ వర్గాల్లో చర్చనీయాంశంగా మారింది.

# తారా కళాశాలలో ప్రపంచ పొగాకు వ్యతిరేక దినోత్సవం




**నదాశివపేట వాన్తవ తెలంగాణ న్యూన్** సంగారెడ్డి జిల్లాతారా ప్రభుత్వ కళాశాల సంగారెడ్డిలో ఎన్ఎస్ఎస్ విభాగాల ఆధ్వర్యంలో ప్రపంచ పొగాకు వ్యతిరేక దినోత్సవాన్ని నిర్వహించడం జరిగిందని కళాశాల వైస్ ప్రిన్సిపల్ డాక్టర్ జగదీశ్వర్ తెలిపినారు. ఎక్కువగా పొగాకు వాడకములో ప్రపంచ దేశాలలో భారతదేశంలో ఒకటని, యువత పొగాకు దాని పదార్థాలను ఉపయోగించి అమూల్యమైన జీవితాన్ని నాశనం చేసుకుంటున్నారని తెలిపినారు. ధూమపానం మరియు మద్యపానం ఆరోగ్యానికి హానికరమే కాకుండా క్యాన్సర్ వంటి ప్రమాదకరమైన వ్యాధుల బారిన పడే అవకాశం ఉందని, ప్రధానంగా ధూమపానం చేసేవారి పక్కన ఉండి ఆ పొగను పీల్చే వారికి కూడా క్యాన్సర్ సంబంధ వ్యాధులు వచ్చే అవకాశం ఉందని తెలిపినారు. పొగాకు ఉత్పత్తులను అమ్మిన, కొన్న నేరమని తెలిపినారు. నేటి యువత ధూమపానము, మద్యపానము బారిన పడకుండా జాగ్రత్త పడాలని ,అప్పుడే ప్రమాదకరమైన క్యాన్సర్ వంటి వ్యాధులు దూరంగా ఉ ండటమే కాక మానసికంగా మరియు శారీరకంగా ఆనందకరమైన జీవితాన్ని గడపవచ్చునని తెలిపినారు . ప్రపంచ పొగాకు వ్యతిరేక దినోత్సవ సందర్భంగా పొగాకు వాడకానికి సంబంధించి అవగాహన కల్పించడానికి ర్యాలీని నిర్వహించడం జరిగిందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో అధ్యాపకులు వాలంటీర్లు తదితరులు పాల్గొన్నారు.




# రాష్ట్ర రాజకీయాల్లో సరికొత్త ప్రత్యామ్నాయంగా అవతరించిన తెలంగాణ రక్షణ సేన టీఆర్ఎస్ పార్టీ వైపు



**సదాశివపేట వాస్తవ తెలంగాణ న్యూస్** సంగారెడ్డి జిల్లా యువత భారీగా ఆకర్షితులవుతోంది. పార్టీ ఆవిర్భావ సమయం నుంచి ప్రజల్లోకి బలంగా వెళ్తున్న సిద్ధాంతాలుముఖ్యంగా ఐదు ప్రధాన ఎజెండాలతో కూడిన పాంచజన్యంనినాదం నియోజకవర్గంలోని యువతీ యువకులను విశేషంగా ప్రభావితం చేస్తోందిసంగారెడ్డి నియోజకవర్గ ఇంచార్జ్ కలబ్ గుర్ దయాకర్ రెడ్డి నేతృత్వంలో ఇప్పటికే నియోజకవర్గవ్యాప్తంగా వందల సంఖ్యలో యువకులు, స్థానిక నాయకులు పార్టీలో చేరుతుండటంతో క్షేత్రస్థాయిలో టీఆర్ఎస్ (రక్షణ సేన) శ్రేణుల్లో ఉత్సాహం నెలకొంది. యువతను కదిలిస్తున్న 'పాంచజన్యంఎజెండా సమాజంలో సమూల మార్పులే ధ్యేయంగా పార్టీ అధినేత్రి కల్వకుంట్ల కవిత ప్రకటించిన పాంచజన్యం ప్రణాళికే తమ పార్టీకి శ్రీరామరక్ష అని పార్టీ శ్రేణులు పేర్కొంటున్నాయి. తెలంగాణ రక్షణ సేన పార్టీ వ్యవస్థాపక అధ్యక్షురాలు కల్వకుంట్ల కవిత వచ్చే నెల జూన్ 7వ తేదీన సంగారెడ్డి జిల్లా కేంద్రంలో పర్యటించనున్నారు. ఈ పర్యటనలో భాగంగా జిల్లా కేంద్రంలోని తెలంగాణ తల్లి విగ్రహానికి ఆమె పూలమాలలు వేసి నివాళులర్పించనున్నారు. పార్టీ అధికారికంగా ఏర్పాటైన తర్వాత జిల్లాలో జరిగే మొదటి కీలక కార్యక్రమం కావడంతో స్థానిక నాయకత్వం దీనిని ప్రతిష్టాత్మకంగా తీసుకుంది. ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

# మల్కాజ్గిరి సీపీ బి. సుమతి ఐపీఎస్ కీసర పోలీస్ స్టేషన్ సందర్శన

**-సి సి కెమరాల పనితీరు, సాంకేతిక పరిజ్ఞానం , కేసుల పరిణత లను పరిశీలన..**
**-మీ సురక్షా లో ప్రజల భాగస్వామ్యాన్ని పెంచండి. సిపి బి. సుమతి.**
**-పచ్చదనం పరిశుభ్రత లో సిఐ పని తీరు పై సంతృప్తి..**






**కీసర సర్కిల్ వాస్తవ తెలంగాణ న్యూస్/** మేడ్చల్ జిల్లా కీసర సర్కిల్ మల్కాజ్గిరి పోలీస్ కమిషనర్ సుమతి సోమవారం కీసర పోలీస్ స్టేషన్ను సందర్శించారు. ఈ సందర్భంగా స్టేషన్లోని సీసీ కెమెరాల పనితీరు, స్టేషన్ పరిసరాల పరిశుభ్రత, రికార్డులు, వివిధ విభాగాల నిర్వహణ, ఇతర సౌకర్యాలను పరిశీలించారు.అనంతరం క్రైమ్ విభాగం సిబ్బందితో, రిసెప్షన్ మరియు ఇతర విభాగల సిబ్బందితో మాట్లాడి వారి విధులపై అవగాహనను పరిశీలించారు. సాంకేతిక పరిజ్ఞానాన్ని మరింత సమర్థవంతంగా వినియోగించి ప్రజలకు వేగవంతమైన సేవలు అందించాలని సూచించారు. పోలీస్ స్టేషన్ ఆవరణను పరిశీలించిన సీపీ, అక్కడి పరిశుభ్రత, పచ్చదనం పట్ల సంతృప్తి వ్యక్తం చేశారు.విభాగాల ఇన్చార్జిలు, స్టేషన్ సిబ్బందితో ప్రత్యేకంగా సమావేశమై విధుల నిర్వహణలో మరింత చురుకుదనం ప్రదర్శించాలని ఆదేశించారు.

అలాగే సాంకేతిక యాప్ల వినియోగం,( ఎన్ పి డి ఎస్)కేసుల దర్యాప్తు, మీ సురక్షా అప్లికేషన్లో ప్రజల భాగస్వామ్యాన్ని పెంచడం, వివరాలను ఎప్పటికప్పుడు నవీకరించడం వంటి అంశాలపై దిశానిర్దేశం చేశారు. ప్రజలకు సురక్షితమైన, పారదర్శకమైన, సమర్థవంతమైన పోలీసు సేవలు అందించే దిశగా ప్రతి ఒక్కరూ బాధ్యతాయుతంగా పనిచేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో కీసర ఇన్స్పెక్టర్ ఆంజనేయులు, యస్ ఐ లు మరియు స్టేషన్ సిబ్బంది పాల్గొన్నారు.




# TGIIC జోనల్ కార్యాలయంలో 'ఖాళీ కుర్చీలు' దర్శనం

**ఉదయం 11 గంటలు దాటినా సిబ్బంది గైర్హాజరీపై విమర్శలు -- పారిశ్రామిక అభివృద్ధి లక్ష్యాలకు విరుద్ధంగా క్షేత్రస్థాయి పనితీరు**



**కుత్బుల్లాపూర్, వాస్తవ తెలంగాణ న్యూస్ ప్రతినిధి దుర్గారావు...** పారిశ్రామిక రంగాన్ని వేగవంతం చేయాలన్న ప్రభుత్వ లక్ష్యాలకు భిన్నంగా క్షేత్రస్థాయి కార్యాలయాల పనితీరు నత్తనడకను తలపిస్తోందనే విమర్శలు వినిపిస్తున్నాయి. ఈ క్రమంలో మేడ్చల్--సిద్దిపేట జోన్ పరిధిలోని షాపూర్నగర్లో ఉన్న తెలంగాణ పారిశ్రామిక మౌలిక సదుపాయాల సంస్థ TGIIC జోనల్ కార్యాలయం సోమవారం ఉ దయం సిబ్బంది గైర్హాజరీతో వెలవెలబోయిన దృశ్యం కనిపించింది. ఆఫీసు పని సమయం దాటి ఉ దయం 11 గంటలు గడిచినా, కార్యాలయంలోని పలు సెక్షన్లలో కీలక సీట్లు ఖాళీగా దర్శనమివ్వడం గమనార్హం. కొద్దిమంది మహిళా సిబ్బంది, కింది స్థాయి ఉద్యోగులు మాత్రమే విధుల్లో ఉన్నట్లు తెలిసింది. అయితే కీలక సెక్షన్లలో ఉండాల్సిన అధికారులు, సీనియర్ అసిస్టెంట్లు అందుబాటులో లేకపోవడం పట్ల సందర్శకులు, స్థానికులు ఆశ్చర్యం వ్యక్తం చేశారు. అధికారుల గైర్హాజరీపై వివిధ రకాల కారణాలు వినిపిస్తున్నాయి. కొందరు ఫీల్డ్ విజిట్లో ఉన్నారని, మరికొందరు విధులకు హాజరుకాలేదని, ఇంకొందరి బదిలీల నేపథ్యంలో కార్యాలయ పనితీరులో సమన్వయం లోపించిందని సమాచారం. అయితే కార్యాలయంలో సమయపాలన, హాజరు నియమాలు పాటించకపోవడం పట్ల విమర్శలు వ్యక్తమవుతున్నాయి. పారిశ్రామిక అభివృద్ధికి కీలకమైన TGIIC వంటి సంస్థల్లో ఇలాంటి పరిస్థితులు కొనసాగితే, ప్రభుత్వ లక్ష్యాల అమలుపై ప్రభావం పడే అవకాశం ఉందని స్థానికులు అభిప్రాయపడుతున్నారు. అధికారులు వెంటనే స్పందించి కార్యాలయ పనితీరును పునరుద్ధరించాలనే డిమాండ్లు వినిపిస్తున్నాయి.

# శంకర్ పల్లి ఎంపీడీవో గా పదవీ బాధ్యతలు చేపట్టిన వి. ప్రవీణ్ కుమార్..



**శంకర్ పల్లి వాస్తవ తెలంగాణ న్యూస్;** శంకర్ పల్లి మండల ప్రజా పరిషత్ అధికారిగా ( ఎంపీడీవో) వి. ప్రవీణ్ కుమార్ పదవీ బాధ్యతలు చేపట్టారు. జిల్లేడు చౌదరి గూడెం నుండి ఇక్కడికి బదిలీపై వచ్చారు. కాగా ఎంపీడీవో కార్యాలయం సిబ్బంది నూతన ఎంపీడీవో కు శాలువాతో సత్కరించి స్వాగతం పలికారు. ఈ కార్యక్రమంలో ఎంపీఓ గిరిరాజు, సూపరిండెంట్ గోపాలకృష్ణ తదితరులు ఉన్నారు.

# గాంధీ నగర్‌లో సీసీ రోడ్ల నిర్మాణానికి తక్షణ చర్యలు తీసుకోవాలని వినతి

## చింతల్ సర్కిల్ ఉప కమిషనర్‌కు వినతిపత్రం అందజేసిన స్వామి వివేకానంద యువజన సంఘం ప్రతినిధులు




**కుత్బుల్లాపూర్, వాస్తవ తెలంగాణ న్యూస్ ప్రతినిధి దుర్గారావు** కుత్బుల్లాపూర్ నియోజకవర్గం 281 డివిజన్ పరిధిలోని గాంధీ నగర్ రోడ్డు నెంబర్ 6, 8లో నూతన సీసీ రోడ్ల నిర్మాణం చేపట్టాలని కోరుతూ సోమవారం నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో స్వామి వివేకానంద యువజన సంఘం ఆధ్వర్యంలో సంబంధిత అధికారులకు వినతిపత్రం సమర్పించారు. ఈ సందర్భంగా సంఘం అధ్యక్షులు జల్దా లక్ష్మినాథ్‌తో పాటు తిమ్మయ్య, రాజిరెడ్డి, శ్రీధర్, అప్పారావు తదితరులు చింతల్ సర్కిల్ ఉప కమిషనర్ ని కలిసి ప్రాంతంలో నెలకొన్న రహదారి సమస్యలను వివరించారు. వర్షాకాలంలో రోడ్లు మరింత దెబ్బతిని ప్రజలకు తీవ్ర ఇబ్బందులు కలుగుతున్నాయని వారు వినతిలో పేర్కొన్నారు. ప్రజా రవాణా సౌకర్యం, అత్యవసర సేవల రాకపోకలకు కూడా ఇబ్బందులు ఎదురవుతున్నాయని, వెంటనే సీసీ రోడ్ల నిర్మాణానికి చర్యలు తీసుకోవాలని కోరారు. సమస్యను సానుకూలంగా స్వీకరించిన అధికారులు త్వరలో అవసరమైన చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చినట్లు సంఘం ప్రతినిధులు తెలిపారు. ప్రాంత అభివృద్ధి కోసం ప్రజా సమస్యలను పరిష్కరించే దిశగా సంబంధిత శాఖ తక్షణ చర్యలు తీసుకోవాలని స్థానికులు కూడా కోరుతున్నారు.

# మున్నూరు కాపు సంఘం రాష్ట్ర కార్యదర్శి కర్ర వెంకటేశ్వర్ పటేల్ కు ఘన సన్మానం:



**కీసర మండలం వాస్తవ తెలంగాణ న్యూస్/** మేడ్చల్ జిల్లా కీసర మండలం రాష్ట్ర అధ్యక్షులు పుట్టం పురుషోత్తం రావు పటేల్ ఆధ్వర్యంలో 4 వ రాష్ట్రకార్యవర్గ సమావేశం నిర్వహించారు.ముఖ్య అతిథి గా మాజీ ఎమ్మెల్యే మాజీ వరంగల్ మేయర్ నన్నపనేని నరేందర్ చేతులమీదుగా కర్ర వెంకన్న పటేల్ ని ఘనంగా సన్మానించారు ఈ కార్యక్రమంలో పెద్ది పెంటయ్య పటేల్,లక్ష్మణ్ పటేల్,సతీష్ పటేల్,రాష్ట్ర జాయింట్ సెక్రటరీ పోతంశెట్టి వెంకటేశ్వర్ రావు పటేల్ తదితరులు పాల్గొన్నారు.

# రాయవరం మాజీ సర్పంచ్ కుక్కల పావని కనకరాజు యాదవ్ హౌస్ అరెస్ట్..

## అరెస్టులతో ప్రజల గొంతుకను ఆపలేరు..కనకరాజు యాదవ్ .



**గజ్వేల్ నియోజకవర్గం వాస్తవ తెలంగాణ న్యూస్/** సిద్దిపేట జిల్లా గజ్వేల్ నియోజకవర్గం కుకునూర్పల్లి మండలం రాయవరం గ్రామంలో మాజీ సర్పంచ్ కుక్కల పావని కనకరాజు యాదవ్ చలో ముఖ్యమంత్రి క్యాంపు కార్యాలయం ముట్టడి కార్యక్రమం లో భాగంగా మాజీ సర్పంచ్ కుక్కల పావని కనకరాజు యాదవ్ ని కుకునూర్పల్లి పోలీసులు హౌస్ అరెస్ట్ చేశారు. అరెస్ట్ ల ద్వారా మా నిరసనలను ఆపాలేరు అని, వీలైతే రైతుల దగ్గర ధాన్యాన్ని కొని తీరాలి అన్నారు. రాత్రింబవళ్ళు శ్రమించి ¿£ష్టపడి పండించినా ధాన్యాన్ని కొనలేని కాంగ్రెస్ ప్రభుత్వం పై రైతుల పట్ల ఆవేదన వ్యక్తం చేశారు. అరెస్టల తో ప్రజల గొంతుకను ఆపలేరు అని కుక్కల పావని కనకరాజు యాదవ్ అన్నారు.

# సాయిబాబానగర్ డివిజన్‌లో నిలిచిపోయిన కమ్యూనిటీ హాళ్ల పనులు త్వరగా పూర్తి చేయాలి -- కాంగ్రెస్ నేతల వినతి...

**కుత్బుల్లాపూర్, వాస్తవ తెలంగాణ న్యూస్ ప్రతినిధి దుర్గారావు....** కుత్బుల్లాపూర్ నియోజకవర్గం సాయిబాబానగర్ (292) డివిజన్ పరిధిలో సుదీర్ఘకాలంగా నిలిచిపోయిన కమ్యూనిటీ హాళ్ల నిర్మాణ పనులను వెంటనే పునరుద్ధరించి త్వరితగతిన పూర్తి చేయాలని కాంగ్రెస్ పార్టీ నేతలు అధికారులను కోరారు. ఈ నేపథ్యంలో నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ కోలన్ హనుమంత్ రెడ్డి ఆదేశాల మేరకు సోమవారం మేడ్చల్ జిల్లా కలెక్టర్ కార్యాలయంలో పంచాయతీ రాజ్ శాఖ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ (ఈఈ) చంద్రశేఖర్‌ను కలిసి నేతలు వినతిపత్రం సమర్పించారు.

**నిలిచిపోయిన పనులపై సమగ్ర వివరణ**


కృషి కాలనీ, పుష్పగిరి బస్తీ, సూరారం కాలనీతో పాటు సాయిబాబానగర్ వెల్ఫేర్ అసోసియేషన్ పరిధిలో కమ్యూనిటీ హాళ్ల నిర్మాణ పనులు వివిధ కారణాలతో మధ్యలోనే నిలిచిపోయిన విషయాన్ని నేతలు ఈఈ దృష్టికి తీసుకెళ్లారు. ఈ కారణంగా స్థానిక ప్రజలు ఎదుర్కొంటున్న ఇబ్బందులను వివరించారు. ప్రజలకు అత్యంత అవసరమైన ఈ కమ్యూనిటీ హాళ్లను తక్షణమే పూర్తి చేసి అందుబాటులోకి తేవాలని వారు విజ్ఞప్తి చేశారు. కాలనీల అభివృద్ధికి సంబంధించిన మౌలిక సదుపాయాలు త్వరితగతిన పూర్తికావాలని కోరారు.

**సానుకూలంగా స్పందించిన అధికారులు**

వినతిపత్రాన్ని స్వీకరించిన పంచాయతీ రాజ్ శాఖ ఈఈ చంద్రశేఖర్ సమస్యపై సానుకూలంగా స్పందించారు. పెండింగ్ పనుల వివరాలను సమగ్రంగా పరిశీలించి, అవసరమైన నిధుల విడుదలతో పాటు నిర్మాణ పనులను త్వరలోనే పునరుద్ధరించేందుకు చర్యలు తీసుకుంటామని ఆయన హామీ ఇచ్చారు.

**ప్రజా సమస్యల పరిష్కారమే లక్ష్యం**

ఈ సందర్భంగా కాంగ్రెస్ నేత భాస్కర్ రెడ్డి మాట్లాడుతూ ప్రజా అవసరాలకు సంబంధించిన మౌలిక సదుపాయాల అభివృద్ధి, సమస్యల పరిష్కారమే తమ ప్రధాన లక్ష్యమని తెలిపారు.



స్థానిక కాలనీల అభివృద్ధికి అధికారులు పూర్తిస్థాsTTýËసహకరిస్తారనే నమ్మకం ఉందని ఆయన ఆశాభావం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో డివిజన్ పరిధిలోని పలువురు కాంగ్రెస్ నాయకులు, కాలనీల వెల్ఫేర్ అసోసియేషన్ ప్రతినిధులు పాల్గొన్నారు.

# ఈటెల రాజేందర్‌పై దుష్ప్రచారాన్ని తీవ్రంగా ఖండించిన ఏనుగు సుదర్శన్ రెడ్డి

- ప్రజల గుండెల్లో స్థానం సంపాదించిన నాయకుడిపై బురదజల్లే కుట్రలను ప్రజలు ఎప్పటికీ నమ్మరు.
- ఈటెల రాజేందర్ ఒక పేరు కాదు... తెలంగాణ ప్రజల గుండెల్లో చెరగని విశ్వాసం
- బురదజల్లే ప్రయత్నాలు ఎన్నైనా కావచ్చు... ప్రజల ప్రేమ ముందు అవన్నీ బలాదూర్!

**ఘట్కెసర్ సర్కిల్ వాస్తవ తెలంగాణ న్యూస్/** మేడ్చల్ జిల్లా ఘట్కేసర్ సర్కిల్ మేడ్చల్ నియోజకవర్గ బీజేపీ ఇంచార్జ్, రాష్ట్ర కార్యవర్గ సభ్యులు, మాజీ ఎంపీపీ ఏనుగు సుదర్శన్ రెడ్డి బీజేపీ జాతీయ కార్యవర్గ సభ్యులు,మాజీ మంత్రి, మల్కాజ్గిరి పార్లమెంట్ సభ్యులు ఈటల రాజేందర్ పై జరుగుతున్న దుష్ప్రచారాన్ని తీవ్రంగా ఖండించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, ఈటెల రాజేందర్ కేవలం ఒక రాజకీయ నాయకుడు మాత్రమే కాదని, తెలంగాణ ప్రజల ఆత్మగౌరవానికి ప్రతీకగా నిలిచిన ప్రజానాయకుడని పేర్కొన్నారు. తెలంగాణ ఉద్యమంలో ఆయన చేసిన సేవలను, ప్రజల కోసం సాగించిన పోరాటాలను ఎవరూ చెరిపివేయలేరని అన్నారు.ప్రజల కష్టసుఖాల్లో అండగా నిలిచే నాయకుడిగా, అర్ధరాత్రి అయినా ప్రజల సమస్యలకు స్పందించే వ్యక్తిగా ఈటెల రాజేందర్ ప్రత్యేక గుర్తింపు పొందారని చెప్పారు. హుజూరాబాద్ నుంచి మల్కాజిగిరి వరకు ప్రజలు ఆయనకు అందించిన అపారమైన ఆదరణ, విశ్వాసమే ఆయన నాయకత్వానికి నిదర్శనమని పేర్కొన్నారు.కొంతమంది రాజకీయ అసూయతో, వ్యక్తిగత ద్వేషంతో, పార్టీని బలహీనపరిచే ఉద్దేశంతో ఈటెల రాజేందర్ పై అసత్య ప్రచారాలు చేస్తున్నారని విమర్శించారు. అయితే అసత్య



ఆరోపణలు, దుష్ప్రచారాలతో ప్రజల హృదయాల్లో ఆయన సంపాదించుకున్న గౌరవాన్ని ఏమాత్రం తగ్గించలేరని స్పష్టం చేశారు."సూర్యుడిపై ఉమ్మేస్తే అది తిరిగి మన ముఖంపైనే పడుతుంది" అన్నట్లుగా, ప్రజల అభిమానాన్ని పొందిన నాయకుడిపై బురదజల్లే ప్రయత్నాలు చేసే వారే ప్రజల ముందు బట్టబయలవుతారని అన్నారు.ఈ దుష్ప్రచారం వెనుక ఉన్న వ్యక్తులను వెంటనే గుర్తించి, సీసీటీవీ ఫుటేజ్ ఆధారంగా సమగ్ర విచారణ జరిపి, బాధ్యులపై కఠిన చర్యలు తీసుకోవాలని ఆయన డిమాండ్ చేశారు. బీజేపీని బలోపేతం చేయాలంటే నాయకులను టార్గెట్ చేసే రాజకీయాలు కాకుండా, అందరినీ కలుపుకొని ముందుకు సాగే రాజకీయాలు అవసరమని పేర్కొన్నారు. ఈటెల రాజేందర్ కి పార్టీ శ్రేణులు, కార్యకర్తలు సంపూర్ణ మద్దతుగా నిలవాలని, నాయకత్వాన్ని కాపాడినప్పుడే పార్టీ మరింత బలపడుతుందని, పార్టీ బలపడితే తెలంగాణలో కమలం వికసించడం ఖాయమని ఏనుగు సుదర్శన్ రెడ్డి అన్నారు.

# ప్లాస్టిక్ రహిత కోంపల్లి లక్ష్యంగా అవగాహన ర్యాలీ

## సింగిల్ యూజ్ ప్లాస్టిక్ నిషేధంపై ప్రజలకు చైతన్యం

## నిబంధనలు ఉల్లంఘిస్తే కఠిన చర్యలు : డిప్యూటీ కమిషనర్ డి. లావణ్య




**కోంపల్లి, వాస్తవ తెలంగాణ న్యూస్ ప్రతినిధి దుర్గారావు....** పర్యావరణ పరిరక్షణ, ప్రజారోగ్య సంరక్షణ లక్ష్యంగా కోంపల్లి సర్కిల్ పరిధిలో సింగిల్ యూజ్ ప్లాస్టిక్ నిషేధంపై సోమవారం విస్తృత అవగాహన ర్యాలీ నిర్వహించారు. డిప్యూటీ కమిషనర్ డి. లావణ్య ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ కార్యక్రమంలో మున్సిపల్ అధికారులు, పారిశుధ్య సిబ్బంది, ప్రజాప్రతినిధులు, స్థానిక ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. ర్యాలీ సందర్భంగా అధికారులు ప్లాస్టిక్ వినియోగం వల్ల పర్యావరణానికి, జీవవైవిధ్యానికి, ప్రజారోగ్యానికి కలుగుతున్న దుష్ప్రభావాలను ప్రజలకు వివరించారు. ఒకసారి ఉపయోగించి పారవేసే సింగిల్ యూజ్ ప్లాస్టిక్ వస్తువుల వినియోగం, నిల్వ, విక్రయం, పంపిణీపై ప్రభుత్వం నిషేధం విధించిన నేపథ్యంలో ప్రతి ఒక్కరూ నిబంధనలు పాటించాలని పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా డిప్యూటీ కమిషనర్ డి. లావణ్య మాట్లాడుతూ, ప్లాస్టిక్ కాలుష్య నిర్మూలనలో ప్రజల భాగస్వామ్యం ఎంతో కీలకమని పేర్కొన్నారు. సింగిల్ యూజ్ ప్లాస్టిక్ క్యారీ బ్యాగులు, కప్పులు, ప్లేట్లు, గ్లాసులు, స్ట్రాలు తదితర నిషేధిత వస్తువులను ఎట్టి పరిస్థితుల్లోనూ వినియోగించరాదని స్పష్టం చేశారు. వాటికి బదులుగా గుడ్డ సంచులు, జూట్ బ్యాగులు, కాగిత సంచులు వంటి పర్యావరణహిత ప్రత్యామ్నాయాలను ఉపయోగించాలని సూచించారు. నిషేధిత ప్లాస్టిక్ వస్తువులను విక్రయించడం, నిల్వ ఉంచడం లేదా పంపిణీ చేయడం చట్టరీత్యా శిక్షార్హమని హెచ్చరించిన ఆమె, నిబంధనలు ఉల్లంఘించే వారిపై సంబంధిత చట్టాల ప్రకారం జరిమానాలు విధించడంతో పాటు కఠిన చర్యలు తీసుకుంటామని తెలిపారు."ప్లాస్టిక్ రహిత -- స్వచ్ఛమైన కోంపల్లి" లక్ష్య సాధనలో ప్రతి పౌరుడు బాధ్యతాయుతంగా వ్యవహరించి సహకరించాలని ఆమె కోరారు. ఈ కార్యక్రమంలో డీఈఈ (ఎస్‌డబ్ల్యూఎం) డి. తిరుపతి, ఏఈఈ (ఎస్‌డబ్ల్యూఎం) పి. కృప, శానిటరీ సూపర్వైజర్ పోతారెడ్డి, మున్సిపల్ సిబ్బంది, ప్రజాప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.



# వాటర్ వర్క్స్ అధికారులతో సమీక్ష సమావేశం లో ఎమ్మెల్యే లక్ష్మారెడ్డి

## పాల్గొన్నా, నాచారం మాజీ కార్పొరేటర్,నెమురీ మహేష్ గౌడ్



**ఉప్పల్ నియోజకవర్గం వాస్తవ తెలంగాణ న్యూస్/** మేడ్చల్ జిల్లా ఉప్పల్ నియోజకవర్గ పరిధిలో తాగునీటి సరఫరా, నీటి ఒత్తిడి సమస్యలు, కొత్త పైప్‌లైన్‌ల ఏర్పాటు, లీకేజీల నివారణ, మురుగునీటి నిర్వహణ తదితర అంశాలపై వాటర్ వర్క్స్ ఈ డి పంకజా, జీఎం సంతోష్ తో కలిసి ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా




నియోజకవర్గంలోని వివిధ డివిజన్ల ప్రజలు ఎదుర్కొంటున్న తాగునీటి సమస్యలను ఎమ్మెల్యే అధికారుల దృష్టికి తీసుకువెళ్లారు. ముఖ్యంగా వేసవి కాలంలో నీటి కొరత లేకుండా తగిన చర్యలు తీసుకోవాలని, నీటి సరఫరాలో అంతరాయం ఏర్పడకుండా ప్రత్యేక పర్యవేక్షణ చేయాలని సూచించారు. అలాగే పాత పైప్‌లైన్‌ల కారణంగా తరచూ ఏర్పడుతున్న లీకేజీలను వెంటనే గుర్తించి మరమ్మతులు చేపట్టాలని, అవసరమైన ప్రాంతాల్లో కొత్త పైప్‌లైన్‌ల ఏర్పాటు కోసం ప్రతిపాదనలు సిద్ధం చేయాలని అధికారులను ఆదేశించారు. మురుగునీటి సమస్యలు అధికంగా ఉన్న కాలనీలలో ప్రత్యేక చర్యలు తీసుకొని ప్రజలకు ఇబ్బందులు కలగకుండా చూడాలని కోరారు. సమావేశంలో అధికారులు నియోజకవర్గంలో కొనసాగుతున్న వాటర్ వర్క్స్ పనుల పురోగతిని వివరించగా, ప్రజల సమస్యల పరిష్కారానికి పూర్తి సహకారం అందిస్తామని హామీ ఇచ్చారు.

# ప్రజా సమస్యలకు తక్షణ పరిష్కారమే ప్రాధాన్యం

## ప్రజావాణి కార్యక్రమంలో స్పష్టం చేసిన సిఎంసీ డిప్యూటీ కమిషనర్ డి. లావణ్య ఫిర్యాదులపై నిర్లక్ష్యం వహిస్తే కఠిన చర్యలు తప్పవని హెచ్చరిక

**కొంపల్లి, వాస్తవ తెలంగాణ న్యూస్ ప్రతినిధి దుర్గారావు.....** ప్రజల నుండి వచ్చే ఫిర్యాదులు, సమస్యలపై సంబంధిత అధికారులు తక్షణమే స్పందించి, వాటికి శాశ్వత పరిష్కారం చూపే దిశగా చర్యలు చేపట్టాలని కొంపల్లి మున్సిపల్ కార్పొరేషన్ (సిఎంసీ) సర్కిల్--56 డిప్యూటీ కమిషనర్ డి. లావణ్య ఆదేశించారు. సోమవారం సర్కిల్ కార్యాలయంలో నిర్వహించిన 'ప్రజావాణి' కార్యక్రమంలో ఆమె స్వయంగా పాల్గొని ప్రజల నుండి వినతులు స్వీకరించారు. సమస్యల తీవ్రతను బట్టి క్షేత్రస్థాయిలో పరిశీలన చేసి, నిర్దిష్ట కాలపరిమితిలో నివేదికలు సమర్పించాలని సంబంధిత శాఖల అధికారులను ఆమె ఆదేశించారు. సోమవారం నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో ప్రజల నుండి మొత్తం మూడు ప్రధాన వినతులు అందాయి. వాటి వివరాలు ఇలా ఉన్నాయి:

1. **అక్రమ నిర్మాణాలపై చర్యల కోసం విజ్ఞప్తి** మున్సిపాలిటీ పరిధిలో ఎటువంటి అనుమతులు లేకుండా నిబంధనలకు విరుద్ధంగా నిర్మిస్తున్న ఒక షెడ్‌పై తక్షణ చట్టపరమైన చర్యలు తీసుకోవాలని స్థానికులు ఫిర్యాదు చేశారు.
2. **డ్రైనేజీ సమస్యకు శాశ్వత పరిష్కారం కోరుతూ వినతి**




ఉమా మహేశ్వరి కాలనీలో మురుగునీటి పారుదల వ్యవస్థ సరిగా లేక ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని, ఈ సమస్యకు శాశ్వత పరిష్కారం చూపాలని కాలనీవాసులు విజ్ఞప్తి చేశారు.

3. **కల్వర్టు పనులు వెంటనే ప్రారంభించాలని డిమాండ్**

పాండు బస్తీలో ఇప్పటికే మంజూరైన కల్వర్టు నిర్మాణ పనులను ఎలాంటి ఆలస్యం లేకుండా వెంటనే ప్రారంభించాలని, తద్వారా రవాణా ఇబ్బందులు తొలగించాలని స్థానికులు కోరారు. ప్రజావాణిలో వచ్చిన ప్రతి అర్జీని సంబంధిత విభాగాలకు బదిలీ చేశామని ఈ సందర్భంగా డిప్యూటీ కమిషనర్ డి. లావణ్య తెలిపారు.

ప్రజల సమస్యలకు అత్యంత ప్రాధాన్యం ఇచ్చి, నిర్దేశిత కాలపరిమితి లోగా పరిష్కరించేందుకు యంత్రాంగం కట్టుబడి ఉందని ఆమె స్పష్టం చేశారు. నిర్లక్ష్యం లేదా జాప్యం చోటు చేసుకుంటే కఠిన చర్యలు తప్పవని ఆమె హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కార్పొరేషన్ విభాగాధికారులు, సూపరింటెండెంట్లు, సిబ్బంది పాల్గొన్నారు.

# రాగిడి లక్ష్మారెడ్డి అద్వర్యం లో ఘట్‌కేసర్ మండలం లో బీఆర్ఎస్ పార్టీ కార్యకర్తల విస్తృత స్థాయి సమావేశం..





**ఘాట్కేసర్ సర్కిల్ వాస్తవ తెలంగాణ న్యూస్/**మేడ్చల్ జిల్లా మేడ్చల్ నియోజకవర్గం ఘట్‌కేసర్ మండలం పరిధిలోని అన్నోజీ గూడ లోని తుల్లిప్ హోటల్లో జరిగిన పోచారం, ఘట్కేసర్, ఎదులాబాద్ డివిజన్ బీఆర్ఎస్ పార్టీ కార్యకర్తల విస్తృత స్థాయి సమావేశం ఘనంగా నిర్వహించబడింది. ఈ సమావేశానికి ముఖ్య అతిథులుగా మల్కాజ్గిరి పార్లమెంట్ బీఆర్ఎస్ పార్టీ ఇంచార్జ్ డలిమేడ్చల్ నియోజకవర్గ బీఆర్ఎస్ పార్టీ సభ్యత్వ నమోదు ఇంచార్జ్ రాగిడి లక్ష్మారెడ్డిలిబి అర్ ఎస్ పార్టీ నాయకుడు చామాకురా మహేందర్ రెడ్డి హాజరై పార్టీ శ్రేణులకు దిశానిర్దేశం చేశారు. **ఈ సందర్భంగా రాగిడి లక్ష్మారెడ్డి** మాట్లాడుతూ, పార్టీ కష్టకాలంలో సైతం మేడ్చల్ బీఆర్ఎస్ పార్టీ జెండాను ఎగురవేస్తూ, పార్టీ కోసం అహర్నిశలు కష్టపడుతున్న ప్రతి కార్యకర్తకు అభినందనలు తెలిపారు. కార్యకర్తలే పార్టీకి వెన్నెముక అని, వారి సేవలను పార్టీ ఎప్పటికీ గుర్తుంచుకుంటుందని అన్నారు. ఈ సమావేశంలో పార్టీ సభ్యత్వ నమోదు కార్యక్రమాన్ని విస్తృతంగా ప్రజల్లోకి తీసుకెళ్లడం, ప్రతి కార్యకర్త పార్టీ బలోపేతానికి కృషి చేయడం, అలాగే( ఎస్ ఐ ఆర్) కార్యక్రమాన్ని విజయవంతం చేయడానికి సమిష్టిగా ముందుకు సాగాలని లిరాగిడి లక్ష్మారెడ్డిలినాయకులు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ ప్రజాప్రతినిధులు, మాజీ ప్రజాప్రతినిధులు, మున్సిపల్/ డివిజన్/వార్డు అధ్యక్షులు, సీనియర్ నాయకులు, మహిళా నాయకురాళ్ళు, యువజన విభాగం నాయకులు – సభ్యులు, పార్టీ వివిధ అనుబంధ సంఘాల నాయకులు – సభ్యులు, కార్యకర్తలు, అభిమానులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

# 40,000/ రూపాయల సీఎం రిలీఫ్ ఫండ్ చెక్ ను అందించినా వర్కింగ్ ప్రెసిడెంట్ రామిడి విజయ్ రెడ్డి కృతజ్ఞతలు తెలిపినా లబ్ధి దారులు..




**కీసర సర్కిల్ వాస్తవ తెలంగాణ న్యూస్/** మేడ్చల్ జిల్లా కీసర సర్కిల్ కాంగ్రెస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ రామిడి విజయ్ రెడ్డి చేతుల మీదుగా లబ్ధి దారులు జూపల్లి నర్సింహా కు ముఖ్యమంత్రి సహాయ నిది నుండి మంజూరైన 40,000/ రూపాయల విలువైన చెక్కును వారి కుటుంబానికి అందచేశారు. పేద మధ్య తరగతి వారికి కష్టకాలం లో ఆర్థిక సహాయంగా బరోసా కల్పించినందుకు లబ్ధి దారులు ముఖ్య మంత్రి రేవంత్ రెడ్డి కి, మరియు కాంగ్రెస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ విజయ్ రెడ్డి, కి నాయకులకు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమం లో మాజీ ఉపసర్పంచ్ లక్ష్మణ్ శర్మ మాజీ ట్రస్ట్ బోర్డ్ సభ్యులు, రెడ్డబోయిన ప్రవీణ్ యూత్ కాంగ్రెస్ జనరల్ సెక్రెటరీ, మేడ్చల్ అసెంబ్లీ వెంకట్ చారి, యువజన నాయకులు మల్లేష్ యాదవ్ పాల్గొన్నారు.

# రోడ్ల ఆక్రమణలపై ఉక్కుపాదం మోపాలి

**-సీఎంసీ కమిషనర్ సృజనకు సీపీఐ వినతి**
**-చింతల్ సర్కిల్‌లో రోడ్ల ఆక్రమణలతో ప్రజలకు తీవ్ర ఇబ్బందులు**
**-ఫుట్‌పాత్‌లు, సీసీ రోడ్లు, కాలనీల సమస్యల పరిష్కారానికి విజ్ఞప్తి**



**జగద్గిరిగుట్ట, వాస్తవ తెలంగాణ న్యూస్ ప్రతినిధి దుర్గారావు..** ప్రజా పాలన--పట్టణ ప్రగతి కార్యక్రమంలో భాగంగా జగద్గిరిగుట్టకు విచ్చేసిన సైబరాబాద్ మున్సిపల్ కమిషనర్ సృజనకు సీపీఐ నాయకులు వినతిపత్రం సమర్పించారు. చింతల్ సర్కిల్ పరిధిలో రోడ్లపై పెరుగుతున్న ఆక్రమణలను వెంటనే తొలగించి ప్రజల రాకపోకలకు సౌకర్యం కల్పించాలని కోరారు. ఈ సందర్భంగా సీపీఐ జిల్లా కార్యదర్శి ఉమామహేష్ మాట్లాడుతూ, సర్కిల్ పరిధిలో నూతనంగా నిర్మిస్తున్న భవనాలు బాల్కనీల పేరుతో రహదారులపైకి విస్తరిస్తున్నాయని తెలిపారు. దీనివల్ల ప్రజలకు, పరిసర భవనాలకు ఇబ్బందులు తలెత్తుతున్నాయని పేర్కొన్నారు. అలాగే జగద్గిరిగుట్ట ప్రధాన రహదారులపై కొంత మంది వ్యాపారులు వ్యాపార కార్యకలాపాలను రోడ్డుపైనే నిర్వహిస్తూ ఆక్రమణలకు పాల్పడు తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ఇలాంటి అక్రమ నిర్మాణాలు, రోడ్ల ఆక్రమణలపై గతంలో పలుమార్లు అధికారులకు ఫిర్యాదు చేసినప్పటికీ చర్యలు తీసుకోలేదని, ఇప్పటికైనా కఠిన చర్యలు చేపట్టి ఆక్రమణలను తొలగించాలని కమిషనర్‌ను కోరారు. అదేవిధంగా జగద్గిరిగుట్ట--బీరప్పనగర్ మధ్య నిర్మించిన రహదారి పక్కన ఫుట్‌పాత్‌లను ఏర్పాటు చేయాలని సూచించారు. తద్వారా భూముల కబ్జాలను అరికట్టడంతో పాటు పాదచారులకు సురక్షిత మార్గం లభిస్తుందని వివరించారు. జగద్గిరిగుట్ట డివిజన్‌లోని అనేక రహదారులు దెబ్బతిన్నాయని, వాటి స్థానంలో నూతన సీసీ రోడ్లను నిర్మించాలని విజ్ఞప్తి చేశారు. రాజీవ్ గృహకల్ప, వాంబే కాలనీలలో నెలకొన్న పలు మౌలిక సదుపాయాల సమస్యలను కూడా కమిషనర్ దృష్టికి తీసుకెళ్లారు. ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలను తక్షణమే పరిష్కరించాలని కోరుతూ సమగ్ర వినతిపత్రాన్ని అందజేశారు. ఈ కార్యక్రమంలో సీపీఐ మండల సహాయ కార్యదర్శి రాములు, ప్రజానాట్య మండలి అధ్యక్షుడు బాబు, వివిధ రాజకీయ పార్టీల నాయకులు, బస్తీ ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.



# నాగారం డివిజన్ లో మెయిన్ రోడ్డు లో కాంగ్రెస్ అధ్యక్షుల ఆధ్వర్యంలో సెంట్రల్ గ్రిల్ వర్క్ ప్రారంభం - పాల్గొన్నా యువ నాయకులు జీవన్ రెడ్డి





**ఘాట్కేసర్ సర్కిల్ వాస్తవ తెలంగాణ న్యూస్/** మేడ్చల్ జిల్లా ఘట్కేసర్ సర్కిల్ నాగారం ఎస్ వి నగర్ ఎంట్రన్స్ కమాన్ నుంచి ఐకామ్ కంపెనీ వరకు హెచ్ఎండిఏ రేడియల్ మెయిన్ రోడ్ లో రూపాయలు 95 లక్షల సెంట్రల్ మీడియం గ్రిల్ వర్క్ ను నాగారం డివిజన్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు ముప్పు శ్రీనివాస్ రెడ్డి మరియు యువ నాయకులు జీవన్ రెడ్డి అద్వర్యం లో ప్రారంభించారు. ఈ కార్యక్రమం లో మాజీ కౌన్సిలర్ జిల్లా కాంగ్రెస్ పార్టీ ప్రధాన కార్యదర్శి హరి బాబు, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు సతీష్ గౌడ్ , దాసోహం నర్సింగ్ రావు, సన్నీ యాదవ్ , కందాడి శ్రీనివాస్ రెడ్డి, రాజి రెడ్డి , శివ నాయక్, కాంగ్రెస్ పార్టీ నాయకులు పాల్గొన్నారు.

స్పెషల్ స్టోరీ

## బీఆర్ఎస్ అభ్యంతరాలు ఏమిటి..

బీఆర్ఎస్ పార్టీ ప్రభుత్వం తీసుకొస్తున్న కొత్త డిస్కమ్ నిర్ణయాన్ని తీవ్రంగా వ్యతిరేకిస్తోంది. ఉచిత విద్యుత్ పథకాన్ని క్రమంగా బలహీన పరచేందుకు ఇది మొదటి అడుగు కావచ్చని ఆ పార్టీ నేతలు ఆరోపిస్తున్నారు. వ్యవసాయ మోటార్లకు మీటర్లు ఏర్పాటు చేసే అవకాశం ఉందని, భవిష్యత్తులో రైతులపై అదనపు భారం పడవచ్చని ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. మరోవేపు 29 లక్షలకుపైగా కనెక్షన్లు, 5.5లక్షల ట్రాన్స్‌ఫార్మర్ల నిర్వహణ కేవలం 2000 మంది సిబ్బంది సంఖ్య సరిపోదని విద్యుత్ ఉద్యోగ సంఘాలు చెబుతున్నాయి. పరిశ్రమలు, వాణిజ్య వినియోగదారుల నుంచి వచ్చే ఆయాయం లేకుండా రైతు డిస్కమ్ ఆర్థికంగా నిలదొక్కుకోవడం కష్టమని కూడా ప్రతిపక్షాలు వాదిస్తున్నాయి.

## ప్రైవేట్ పరం చేసే కుట్ర: బీఆర్ఎస్

ఉచిత విద్యుత్ ను రద్దు చేసేందుకు రైతు డిస్కం ప్రతిపాదనను రాష్ట్ర ప్రభుత్వం కుట్రపూరితంగా తీసుకొచ్చిందని మాజీ మంత్రులు జగదీశ్ రెడ్డి, సింగిరెడ్డి నిరంజన్ రెడ్డి ఈఆర్సీ ఎదుట వాదనలు వినిపించారు. రైతు డిస్కం ఆలోచనలను వెనక్కి తీసుకోవాలని భారత రాష్ట్ర సమితి తరుపున వారు డిమాండ్ చేశారు. రైతు డిస్కం నిజానికి రైతుల ప్రయోజనాల కోసం కాదని పేర్కొన్నారు. రైతులకు అందుతున్న ఉచిత విద్యుత్‌ను క్రమంగా ఎత్తివేయడంతో పాటు విద్యుత్ రంగాన్ని ప్రైవేటీకరించేందుకు రూపొందించిన కుట్రలో భాగమని ఆరోపించారు. రైతు డిస్కామ్ పేరుతో ఏర్పాటు చేస్తున్న సంస్థ రైతులను చీకట్లలోకి నెట్టే ఉరి డిస్కంగా మారే ప్రమాదం ఉందన్నారు.





# వరమా.. శాపమా!

## రైతు డిస్కమ్‌పై ఉత్కంఠ

- అప్పులతో కొత్త డిస్కమ్ మనుగడ సాధ్యమేనా
- మూడో డిస్కమ్ ఏర్పాటుతో ప్రయోజనాలేంటి
- రైతులకు ఉచిత విద్యుత్ లేకుండా చేస్తారా?
- విద్యుత్ రంగాన్ని ప్రైవేటుపరం చేయడానికా
- తక్కువ సిబ్బందితో మెరుగైన పనితీరు సాధ్యామా
- కాళేశ్వరం, మిషన్ భగీరథ, హైదరాబాద్ వాటర్ బోర్డు వంటి కీలక పథకాలు
- బీఆర్ఎస్ పార్టీ ఎందుకు అభ్యంతరం చెబుతోంది
- ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి బెట్టుగా ఎందుకున్నారు?
- సామాన్యుల మదిలో మెదిలే ప్రశ్నలకు సమాధానమేదీ



| రైతు డిస్కమ్ ప్రస్తుత పరిస్థితి | |
|---|---|
| అంశం | వివరాలు |
| వ్యవసాయ కనెక్షన్లు | 29.05 లక్షలు |
| వ్యవసాయ ట్రాన్స్‌ఫార్మర్లు | 5.60 లక్షలు |
| మొత్తం విద్యుత్ సబ్సిడీ (2025-26) | ₹13,499 కోట్లు |
| వ్యవసాయ సబ్సిడీ | ₹11,602 కోట్లు |
| డిస్కమ్‌ల మొత్తం నష్టాలు | ₹59,671 కోట్లు |
| రైతు డిస్కమ్ ప్రారంభ మూలధనం | ₹5 కోట్లు |
| బదిలీ కానున్న అప్పులు | ₹71,964 కోట్లు |

29 లక్షల రైతు కనెక్షన్లు.. ₹72వేల కోట్ల భారం.. ఉచిత విద్యుత్ భవిష్యత్తుపై చర్చ.. తెలంగాణ ప్రభుత్వం ఏర్పాటు చేస్తున్న రైతు డిస్కమ్ ఇప్పుడు రాష్ట్ర రాజకీయాల్లోనే కాకుండా విద్యుత్ రంగంలోనూ ప్రధాన చర్చగా మారింది. తెలంగాణ రాష్ట్రంలో మూడో విద్యుత్ పంపిణీ సంస్థగా తెలంగాణ రైతు పవర్ డిస్ట్రిబ్యూషన్ కంపెనీ లిమిటెడ్ (TGRPDCL) ఏర్పాటవుతోంది. జూన్ 2వ తేదీన తెలంగాణ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా దీన్ని కార్యాచరణలోకి తీసుకు రావాలని ప్రభుత్వం లక్ష్యంగా పెట్టుకుంది. వ్యవసాయ విద్యుత్ సరఫరాను ప్రత్యేకంగా నిర్వహించేందుకు ఏర్పాటు చేస్తున్న ఈ సంస్థపై ప్రభుత్వం, ప్రతిపక్షాలు, విద్యుత్ ఉద్యోగ సంఘాలు భిన్నాభిప్రాయాలు వ్యక్తం చేస్తున్నాయి.

వాస్తవ తెలంగాణ

## రైతు డిస్కమ్ పరిధిలో ఏముంటాయి..

కొత్త సంస్థ ప్రధానంగా వ్యవసాయ విద్యుత్ కనెక్షన్లు, కాళేశ్వరం వంటి లిఫ్ట్ ఇరిగేషన్ పథకాలు, మిషన్ భగీరథ, హైదరాబాద్ మెట్రో వాటర్ బోర్డు తదితర నీటి సరఫరా వ్యవస్థలకు విద్యుత్ అందిస్తుంది. అంటే రైతులు, నీటి ప్రాజెక్టులు, ప్రభుత్వ నీటి సరఫరా వ్యవస్థలు రైతు డిస్కమ్ పరిధిలోకి వస్తాయి. గృహ, వాణిజ్య, పారిశ్రామిక వినియోగదారులు మాత్రం ప్రస్తుత రెండు డిస్కమ్‌ల కిందనే కొనసాగుతారు.

## ప్రభుత్వం చెబుతున్న ప్రయోజనాలేమిటి..

రైతు డిస్కమ్ ఏర్పాటు వెనుక ప్రధాన ఉద్దేశం వ్యవసాయ విద్యుత్ సరఫరాను ప్రత్యేకంగా పర్యవేక్షించడమేనని ప్రభుత్వం చెబుతోంది. వ్యవసాయ ట్రాన్స్‌ఫార్మర్లు దెబ్బతిన్నప్పుడు మరమ్మతులు వేగంగా చేయడం, గ్రామీణ విద్యుత్ వ్యవస్థపై ప్రత్యేక దృష్టి పెట్టడం, రైతులకు మెరుగైన సేవలు అందించడం సాధ్యమవుతుందని అధికార వర్గాలు భావిస్తున్నాయి. అలాగే వ్యవసాయ సబ్సిడీ భారాన్ని వేరుచేయడం వల్ల ప్రస్తుతం ఉన్న రెండు డిస్కమ్‌ల ఆర్థిక పరిస్థితి మెరుగుపడుతుందని ప్రభుత్వం వాదిస్తోంది. దీంతో వాటి క్రెడిట్ రేటింగ్ మెరుగై భవిష్యత్తులో తక్కువ వడ్డీతో రుణాలు పొందే అవకాశం ఉంటుందని పేర్కొంటోంది. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కూడా రైతులకు ఉచిత విద్యుత్ కొనసాగుతుందని, విద్యుత్ మీటర్ల పేరుతో రైతులపై భారం మోపే ఉద్దేశం లేదని స్పష్టం చేశారు.

## ₹72 వేల కోట్ల భారంతో మనుగడ సాధ్యమా..



అయితే.. రైతు డిస్కమ్‌పై ప్రధాన విమర్శ ఆర్థిక అంశానికే సంబంధించి వస్తోంది. కొత్త సంస్థ ప్రారంభ మూల ధనం కేవలం ₹5 కోట్లు మాత్రమే. కానీ, దీనికి బదిలీ అవుతున్న అప్పులు, బకాయిలు, ఇతర భారం విలువ దాదాపు ₹71,964 కోట్లుగా ఉంది. ఇందులో ప్రభుత్వ శాఖల బకాయిలు, విద్యుత్ కొనుగోలు చెల్లింపులు, రుణాలు ఉన్నాయి. వ్యవసాయ రంగం నుంచి ప్రత్యక్ష ఆదాయం లేకపోయినప్పుడు ఈ భారీ భారాన్ని సంస్థ ఎలా భరిస్తుందనే ప్రశ్నలు నిపుణుల నుంచి వస్తున్నాయి. కొంతమంది విశ్లేషకులు భవిష్యత్తులో ప్రభుత్వంపై సబ్సిడీ భారం మరింత పెరిగే అవకాశం ఉందని హెచ్చరిస్తున్నారు.

## తెలంగాణలో మూడో డిస్కమ్ ఎందుకు?




తెలంగాణ ఏర్పడినప్పటి నుంచి రాష్ట్రంలో రెండు డిస్కమ్‌లు పనిచేస్తున్నాయి. దక్షిణ తెలంగాణలో TGSPDCL, ఉత్తర తెలంగాణలో TGNPDCL విద్యుత్ పంపిణీ బాధ్యతలు నిర్వహిస్తున్నాయి. ఇవి గృహాలు, పరిశ్రమలు, వాణిజ్య సంస్థలు, ప్రభుత్వ కార్యాలయాలతో పాటు వ్యవసాయ రంగానికీ విద్యుత్ సరఫరా చేస్తున్నాయి. అయితే.. పదేళ్లలో వ్యవసాయ రంగానికి 24 గంటల ఉచిత విద్యుత్ అందించడం వల్ల డిస్కమ్‌లపై భారీ ఆర్థిక భారం పడింది. రైతుల నుంచి ప్రత్యక్ష ఆదాయం లేకపోవడం, ప్రభుత్వ సబ్సిడీలు, బకాయిలు పెరగడం వంటి కారణాలతో విద్యుత్ సంస్థల ఆర్థిక పరిస్థితి క్షీణించింది. ఈ ఆర్థిక ఒత్తిడి, పెరుగుతున్న అప్పులు, నష్టాల ప్రభావం డిస్కమ్‌ల పనితీరుపైనా పడింది. కేంద్ర విద్యుత్ మంత్రిత్వ శాఖ విడుదల చేసిన తాజా పంపిణీ సంస్థల పనితీరు ర్యాంకింగ్స్‌లో తెలంగాణకు చెందిన TGSPDCL 51వ స్థానంలో, TGNPDCL 52వ స్థానంలో నిలిచాయి. నిపుణుల అభిప్రాయం ప్రకారం ఈ తక్కువ ర్యాంకులకు ప్రధాన కారణాల్లో భారీ అప్పులు, ఆర్థిక నష్టాలు, సబ్సిడీ బకాయిల భారం కూడా ఒకటిగా పరిగణనలోకి వస్తోంది. కాగా, 2025 మార్చి నాటికి రాష్ట్రంలోని రెండు డిస్కమ్‌ల కలిపి నష్టాలు ₹59,671 కోట్లకు చేరుకున్నాయి. కేంద్ర ప్రభుత్వం విడుదల చేసిన పనితీరు ర్యాంకింగ్స్‌లో తెలంగాణ డిస్కమ్‌లు దేశంలో చివరి స్థానాలకు చేరుకోవడం కూడా ఆందోళన కలిగించింది.

# వర్షాకాలానికి ముందే దెబ్బతిన్న రోడ్ల మరమ్మతులు చేపట్టాలి

**జీడిమెట్ల డిప్యూటీ కమిషనర్‌కు బీఆర్ఎస్ నేత వి. నరేందర్ రెడ్డి వినతి**
**3వ తేదీ నుంచి ప్యాచ్‌వర్క్ పనులు ప్రారంభిస్తామని అధికారుల హామీ**

స్వీకరించిన డిప్యూటీ కమిషనర్ శంకర్ సింగ్ సానుకూలంగా స్పందించి, జూన్ 3 (బుధవారం)






**జీడిమెట్ల, వాస్తవ తెలంగాణ న్యూస్ ప్రతినిధి దుర్గారావు....** వర్షాకాలం ప్రారంభానికి ముందే జీడిమెట్ల 132వ డివిజన్ పరిధిలోని దెబ్బతిన్న రహదారులకు అత్యవసరంగా మరమ్మతుఎలు చేపట్టి ప్రజలకు ఉపశమనం కల్పించాలని బీఆర్ఎస్ సీనియర్ నాయకుడు వి. నరేందర్ రెడ్డి డిమాండ్ చేశారు. ఈ మేరకు జీడిమెట్ల సర్కిల్-24 డిప్యూటీ కమిషనర్ శంకర్ సింగ్‌కు సోమవారం వినతిపత్రం సమర్పించారు.ఈ సందర్భంగా నరేందర్ రెడ్డి మాట్లాడుతూ, శివాజీ సర్కిల్--రాఘవేంద్ర కాలనీ ప్రధాన రహదారి, గోదావరి హోమ్స్ పరిసరాలు, గాయత్రి నగర్, దుర్గా ఎస్టేట్, జీడిమెట్ల విలేజ్‌తో పాటు పలు కాలనీల్లోని రహదారులు పూర్తిగా దెబ్బతిన్నాయని తెలిపారు. రోడ్లపై ఏర్పడిన గుంతల కారణంగా వాహనదారులు, విద్యార్థులు, మహిళలు, వృద్ధులు నిత్యం ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని ఆవేదన వ్యక్తం చేశారు.త్వరలో వర్షాకాలం ప్రారంభం కానున్న నేపథ్యంలో గుంతల్లో వర్షపు నీరు నిల్వ ఉండి ప్రమాదాల ముప్పు మరింత పెరిగే అవకాశం ఉందన్నారు. ప్రజల ప్రాణాలు ప్రమాదంలో పడకముందే సంబంధిత అధికారులు వెంటనే స్పందించి తాత్కాలిక ప్యాచ్‌వర్క్ పనులు చేపట్టాలని కోరారు. అలాగే పూర్తిగా దెబ్బతిన్న ప్రధాన, అంతర్గత రహదారులకు సంబంధించి ఇంజినీరింగ్ అధికారులు ప్రణాళికలు సిద్ధం చేసి, శాశ్వత ప్రాతిపదికన సీసీ (జజ), బీటీ (దీ) రోడ్ల నిర్మాణానికి అవసరమైన ప్రతిపాదనలు రూపొందించి నిధులు మంజూరు చేసేలా చర్యలు తీసుకోవాలని విజ్ఞప్తి చేశారు. వినతిపత్రం నుంచి ప్యాచ్‌వర్క్ పనులు ప్రారంభించి రహదారులపై ఉన్న గుంతలను పూడ్చే చర్యలు చేపడతామని హామీ ఇచ్చారు.ఈ కార్యక్రమంలో కృష్ణనగర్ కాలనీ అధ్యక్షుడు హరిప్రసాద్, మహానగర్ కాలనీ అధ్యక్షుడు కుమార్, కుత్బుల్లాపూర్ సీనియర్ సిటిజన్ అసోసియేషన్ ప్రతినిధి పెద్ది మల్లేష్, మురళి గౌడ్, అసోసియేషన్ సభ్యులు, బీఆర్ఎస్ సీనియర్ నాయకులు రామచంద్ర రెడ్డి, రమణరావు తదితరులు పాల్గొన్నారు. ప్రజల భద్రత, సౌకర్యాలు, రవాణా సౌలభ్యాన్ని దృష్టిలో ఉంచుకుని రహదారి సమస్యలను అత్యంత ప్రాధాన్యంతో పరిష్కరించాలని నరేందర్ రెడ్డి కోరారు. ప్రజా సమస్యల పరిష్కారంలో బీఆర్ఎస్ పార్టీ ఎల్లప్పుడూ ముందుంటుందని, ప్రజల తరఫున నిరంతరం పోరాటం కొనసాగిస్తామని ఆయన స్పష్టం చేశారు.

# నిధులున్నా నరకయాతనే..!

**భవానీనగర్‌లో నిలిచిన యూజీడీ, సీసీ రోడ్ల పనులు**
**ప్రజావాణిలో జోనల్ కమిషనర్‌కు కాలనీవాసుల వినతి**
**వర్షాకాలం ముందే పనులు పూర్తి చేయాలని డిమాండ్**



**కొంపల్లి, వాస్తవ తెలంగాణ న్యూస్ ప్రతినిధి దుర్గారావు.....** ప్రభుత్వం నిధులు మంజూరు చేసినప్పటికీ అధికారుల నిర్లక్ష్యం కారణంగా కొంపల్లి సర్కిల్ పరిధిలోని సుభాష్‌నగర్ డివిజన్, భవానీనగర్ కాలనీవాసులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని స్థానికులు ఆవేదన వ్యక్తం చేశారు. తారా ఫంక్షన్ హాల్ సమీపంలోని కాలనీలో అండర్‌గ్రౌండ్ డ్రైనేజీ (యూజీడీ), సీసీ రోడ్ల నిర్మాణ పనులు నెలలుగా నిలిచిపోవడంతో ప్రజలు నరకయాతన అనుభవిస్తున్నారని పేర్కొన్నారు. ఈ నేపథ్యంలో సోమవారం నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో కుత్బుల్లాపూర్ జోనల్ కమిషనర్‌కు కాలనీవాసుల తరఫున వినతిపత్రం సమర్పించారు. నిలిచిపోయిన పనులను వెంటనే పునఃప్రారంభించి పూర్తి చేయాలని కోరారు. అసంపూర్తిగా వదిలేసిన యూజీడీ పనుల కారణంగా మురుగునీరు రోడ్లపైకి చేరి కాలనీ అంతా దుర్వాసనతో నిండిపోయిందని స్థానికులు తెలిపారు. గుంతలమయమైన రహదారులపై నడవడం, వాహనాలు నడపడం కష్టంగా మారిందన్నారు. ఇంటి పన్నులు సకాలంలో వసూలు చేస్తున్న అధికారులు కనీస మౌలిక సదుపాయాల కల్పనపై ఎందుకు దృష్టి సారించడం లేదని ప్రశ్నించారు.వర్షాకాలం సమీపిస్తున్న నేపథ్యంలో పరిస్థితి మరింత దిగజారే ప్రమాదం ఉందని ఆందోళన వ్యక్తం చేశారు. రోడ్లపై నిల్వ ఉండే మురుగునీటి కారణంగా దోమల వ్యాప్తి పెరిగి డెంగ్యూ, మలేరియా వంటి వ్యాధులు ప్రబలే అవకాశం ఉందన్నారు. ముఖ్యంగా వృద్ధులు, మహిళలు, విద్యార్థులు, ఉద్యోగులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని వివరించారు. ఈ సమస్యపై పలుమార్లు అధికారులకు వినతిపత్రాలు అందజేసినా ఎలాంటి చర్యలు తీసుకోలేదని స్థానికులు ఆరోపించారు. ప్రభుత్వం నిధులు కేటాయించినప్పటికీ పనులు ఎందుకు నిలిచిపోయాయో ప్రజలకు వెల్లడించాలని డిమాండ్ చేశారు. యూజీడీ, సీసీ రోడ్ల నిర్మాణ పనులను యుద్ధప్రాతిపదికన పూర్తి చేసి, పనుల పూర్తి గడువును అధికారికంగా ప్రకటించాలని కోరారు.అధికారులు ఇప్పటికైనా స్పందించి సమస్యను పరిష్కరించకపోతే కాలనీవాసులంతా కలిసి ప్రజాస్వామ్య పద్ధతిలో పెద్ద ఎత్తున ఆందోళన కార్యక్రమాలు చేపడతామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో మేడ్చల్ అర్బన్ జిల్లా బీజేపీ అధికార ప్రతినిధి నల్ల జైశంకర్ గౌడ్, జిల్లా కౌన్సిల్ సభ్యుడు పులి బలరాం, రవివర్మతో పాటు కాలనీవాసులు పాల్గొన్నారు.

# శ్రీరామ్‌నగర్‌లో మౌలిక వసతుల దుస్థితి.. ప్రజలతో కలిసి సమస్యలను పరిశీలించిన భరత్ సింహారెడ్డి

**రోడ్లు, స్ట్రీట్‌లైట్లు, స్పీడ్ బ్రేకర్ల సమస్యలతో స్థానికుల అవస్థలు**
**తక్షణ చర్యలు చేపట్టి సమస్యలను పరిష్కరించాలని అధికారులకు విజ్ఞప్తి**





**కుత్బుల్లాపూర్, వాస్తవ తెలంగాణ న్యూస్ ప్రతినిధి దుర్గారావు.....** కుత్బుల్లాపూర్ నియోజకవర్గంలోని 132 జీడిమెట్ల డివిజన్, కుత్బుల్లాపూర్ డివిజన్ పరిధిలోని శ్రీరామ్‌నగర్, గాయత్రి నగర్ ప్రాంతంలో మౌలిక వసతుల సమస్యలు రోజురోజుకూ తీవ్రమవుతున్నాయని స్థానికులు ఆవేదన వ్యక్తం చేశారు. రోడ్లు దెబ్బతినడం, స్ట్రీట్‌లైట్లు సరిగా పనిచేయకపోవడం, అవసరమైన ప్రాంతాల్లో స్పీడ్ బ్రేకర్లు లేకపోవడంతో ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నట్లు పేర్కొన్నారు. ఈ విషయాన్ని మేడ్చల్ అర్బన్ జిల్లా కార్యదర్శి చెరుకుపల్లి భరత సింహారెడ్డి దృష్టికి తీసుకువెళ్లారు.ఈ నేపథ్యంలో వెంటనే స్పందించిన భరత్ సింహారెడ్డి స్థానిక కాలనీ, అపార్ట్మెంట్ వాసులతో కలిసి సోమవారం శ్రీరామ్‌నగర్ ప్రాంతంలో విస్తృతంగా పర్యటించి సమస్యలను ప్రత్యక్షంగా పరిశీలించారు. అనీష్ గెలాక్సీ, అంబియన్స్, వాసవి నందనం, సంధ్యా వర్షిని అపార్ట్మెంట్లతో పాటు ఎంఎల్ఎన్ కాలనీ పరిసరాలను సందర్శించి నివాసితుల నుంచి సమస్యల వివరాలను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా స్థానికులు తమ ప్రాంతంలో రోడ్లు అధ్వాన్నంగా మారడం వల్ల ప్రయాణాలు కష్టంగా మారాయని, రాత్రి వేళల్లో తగినంత వీధి దీపాలు లేకపోవడం వల్ల భద్రతా సమస్యలు తలెత్తుతున్నాయని వివరించారు. అలాగే పాఠశాలలు, నివాస ప్రాంతాల సమీపంలో స్పీడ్ బ్రేకర్లు లేకపోవడం ప్రమాదాలకు దారితీస్తోందని తెలిపారు. ప్రజల సమస్యలను విన్న భరత్ సింహారెడ్డి, సంబంధిత అధికారులతో మాట్లాడి పెండింగ్‌లో ఉన్న పనులను వెంటనే పూర్తి చేయాలని కోరారు. ప్రజల భద్రత, సౌకర్యాలను దృష్టిలో ఉంచుకుని రోడ్ల మరమ్మతులు, స్ట్రీట్‌లైట్ల ఏర్పాటు, అవసరమైన చోట్ల స్పీడ్ బ్రేకర్ల నిర్మాణం చేపట్టాలని విజ్ఞప్తి చేశారు. ప్రజా సమస్యల పరిష్కారానికి ఎల్లప్పుడూ అందుబాటులో ఉంటామని, సమస్యల పరిష్కారం వరకు తన పోరాటం కొనసాగుతుందని ఆయన తెలిపారు.ఈ కార్యక్రమంలో అనీష్ గెలాక్సీ అపార్ట్మెంట్‌కు చెందిన పాపయ్య దొర, గంగేశ్వరరావు, నిఖిల్, కైలాసం, ఖాజా హుస్సేన్, రాజేష్, అనిల్, సాయికిరణ్, సూర్య, సంధ్యా వర్షిని పెర్ల్ అపార్ట్మెంట్‌కు చెందిన దామోదర సుభాష్, చంద్రబోస్, విద్యాసాగర్, ప్రవీణ్, నాగేశ్వరరావు, వాసవి నందనం అపార్ట్మెంట్‌కు చెందిన కృష్ణ పోకల, రామకృష్ణ, సంతోష్, వినోద్, అంబియన్స్ అపార్ట్మెంట్‌కు చెందిన కరుణాకర్, ఎర్రబల్లి, రాహుల్ కుటల, రమేష్ తదితరులు పాల్గొన్నారు.

# నాగారం డివిజన్ లో శ్రీ వెంకటేశ్వర కాలనీ లో ఏకగ్రీవంగా నూతన కమిటీ ఏర్పాటు..

**-అధ్యక్షులుగా అక్కల సురేష్,కార్యదర్శిగా సంపత్ నాయి**





**ఘట్కేసర్ సర్కిల్ వాస్తవ తెలంగాణ న్యూస్/** మేడ్చల్ జిల్లా మల్కాజిగిరి మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని ఘట్‌కేసర్ సర్కిల్, నాగారం డివిజన్‌లో ఉన్న శ్రీ వెంకటేశ్వర నగర్ కాలనీలో, కాలనీ సభ్యుల సంపూర్ణ సహకారం మరియు ఏకగ్రీవ మద్దతుతో నూతన కాలనీ అసోసియేషన్ కమిటీ ఏర్పాటైంది శ్రీ వెంకటేశ్వర నగర్ కాలనీ సభ్యులందరి మద్దతు, విశ్వాసంతో నేను అక్కల సురేష్ కుమార్ కాలనీ అసోసియేషన్ అధ్యక్షుడిగా ఎన్నిక కావడం ఎంతో ఆనందంగా మరియు గౌరవంగా భావిస్తున్నాను.నూతనంగా ఎన్నికైన కమిటీ సభ్యులందరికీ హృదయపూర్వక అభినందనలు తెలియజేస్తున్నాను. మనందరం కలిసి కాలనీ అభివృద్ధి, సంక్షేమం మరియు సమస్యల పరిష్కారం కోసం ఐక్యంగా పనిచేద్దాం.కాలనీ సభ్యుల ఐక్యత, సహకారమే మా బలం. మీ అందరి సహకారంతో శ్రీ వెంకటేశ్వర నగర్ కాలనీని ఆదర్శవంతమైన కాలనీగా తీర్చిదిద్దడానికి కృషి చేస్తాము.

**ఏకగ్రీవంగా ఎన్నికైన కమిటీ సభ్యులు:**

అధ్యక్షుడు: అక్కల సురేష్ కుమార్ ప్రధాన కార్యదర్శి: పులకుర్తి సాయి సంపత్ ఉపాధ్యక్షులు: కాశపాక మహేష్, కె. శ్రీలక్ష్మి కోశాధికారి: డి. శరత్ కుమార్ సంయుక్త కార్యదర్శి: డి. వినోద్ నాయక్ లుగా కాలనీ కమిటీ ఎన్నుకోబడింది. కాలనీ అభివృద్ధి కి పాటుబడుతానని అక్కల సురేష్ కుమార్ అధ్యక్షుడు, శ్రీ వెంకటేశ్వర నగర్ కాలనీ అసోసియేషన్ తెలిపారు.

# నిజాంపేట్లో పని చేస్తున్న కార్మికులకు 26,000/-(ఇరవై ఆరు వేలు ) జీతం ఇవ్వాలి: బాచుపల్లి మండల కార్యదర్శి పాలభిందెల శ్రీనివాస్




**నిజాంపేట్ వాస్తవ తెలంగాణ న్యూస్ ప్రతినిధి దుర్గారావు.....** నిజాంపేట్ సర్కిల్ పరిధిలోని పని చేస్తున్న మున్సిపల్ కార్మికులకు కనీస వేతనం 26000/-(ఇరవై ఆరు వెయ్యిలు )జీతం ఇవ్వాలని నిజాంపేట్ సర్కిల్ ప్రజావానిలో వినతిపత్రం ఇవ్వడం జరిగింది. అనంతరం సిపిఐ బాచుపల్లి మండల కార్యదర్శి పాలభిందెల శ్రీనివాస్ మాట్లాడుతూ దేశ ప్రధాని నుండి తొలి తెలంగాణ రాష్ట్ర ముఖ్య మంత్రి వరకు అందరు పారిశుద్ధ్య కార్మికుల కళ్ళు కడిగి వారి సమస్య పరిస్కారం కోసం అనేక వాగ్దానాలు చేశారు. అని గుర్తు చేశారు. మున్సిపల్ కార్మికులు ప్రభుత్వం ముందు అనేక డిమాండ్లు పెట్టారుఅని అన్నారు. అందులో రెండవ పిఆర్సి కనీస వేతనాలు 26,000/- రూపాయలు ఇవ్వాలని నిర్ణహించాలని, తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా ఎనిమిది గంటల పని విధానని అమలు చేయాలని, సుప్రీం కోర్టు తీర్పు ప్రకారం సమాన పనికి సమాన వేతనం అమలు చేయాలి అని వారు అన్నారు. అందరికి ఈఎస్ఐ, పిఎఫ్ అమలు చేయాలనీ, అలాగే పండగ సెలవులు, వారాంతపు సెలవులు కూడిన సెలవలు మంజూరు చేయాలనీ వారు డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సిపిఐ నాయకులు ఆశి. యాదయ్య, పొన్నకంటి దస్తగిరి, జీ. శివ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# సంక్షేమంలో సింగరేణి సరికొత్త అధ్యాయం

**హైదరాబాద్: వాస్తవ తెలంగాణ** సింగరేణి కాలరీస్ కంపెనీ లిమిటెడ్ (ఎస్సీసీఎల్) కార్మికుల సంక్షేమం కోసం ప్రమాద బీమా పథకాలను అమలు చేస్తోంది. కార్మికులు ప్రమాదవశాత్తూ మరణిస్తే వారి కుటుంబాలకు రూ. 1.25 కోట్ల వరకు బీమా అందుతోంది. అలాగే సహజ మరణం పొందిన కార్మికుల కుటుంబాలకు ఎలాంటి ప్రీమియం లేకుండా రూ.10 నుంచి రూ.15 లక్షల ఉచిత బీమాను కూడా కల్పిస్తున్నారు. ఈ సదుపాయం కోసం కార్మికులు ఎలాంటి ప్రీమియం చెల్లించాల్సిన అవసరం లేదు. కాంట్రాక్ట్ ఉద్యోగులు, వారి కుటుంబాలకు సైతం రూ. 30 లక్షల ఉచిత ప్రమాద బీమా సౌకర్యాన్ని సంస్థ అమలు చేస్తోంది. ప్రమాదాల వల్ల కుటుంబ పెద్దను కోల్పోయి ఆర్థికంగా కుంగిపోయి ఛిన్నాభిన్నం అయ్యే పరిస్థితుల్లో చిక్కుకున్న జీవితాలకు సంస్థ అందిస్తున్న బీమా భరోసాగా నిలుస్తోంది. 2024లో ప్రారంభమైన ఈ పథకం నేడు దేశవ్యాప్తంగా బీమా రంగంలో ఒక విప్లవాత్మక చేయూతగా మారింది.



**పలు బ్యాంకులతో ఒప్పందం**

కార్మికుల ప్రమాద బీమా అమలుకు సింగరేణి సంస్థ పలు బ్యాంకులతో ఒప్పందం చేసుకుంది. కార్పొరేట్ శాలరీ అకౌంట్స్ కలిగి ఉన్న కార్మికులకు స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా, యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా, కెనరా బ్యాంక్, పంజాబ్ నేషనల్ బ్యాంక్, బ్యాంక్ ఆఫ్ బరోడా, ఇండియన్ ఓవర్సీస్ బ్యాంకులు ప్రమాద బీమా పథకం కింద 1.25 కోట్ల రూపాయలను చెల్లించడానికి సింగరేణితో ఒప్పందం చేసుకొని అమలు చేస్తున్నాయి. సంస్థలో పనిచేస్తున్న 40,275 మంది ఉద్యోగులకు ఈ బీమా వర్తిస్తోంది. సింగరేణి ఉద్యోగులు వ్యక్తిగతంగా పలు ప్రమాద బీమా పథకాలలో సభ్యులుగా ఉన్నప్పటికీ ఆ పథకాల కింద నిబంధనల ప్రకారం ఎంతో కొంత సొమ్మును ఇన్సూరెన్స్ కింద చెల్లిస్తున్నారు. కానీ రాష్ట్ర ప్రభుత్వం తీసుకున్న నిర్ణయంతో సింగరేణిలో పలు బ్యాంకులు అమలు జరుపుతున్న ప్రమాద బీమా పథకానికి ఎవరూ ఒక్క రూపాయి కూడా చెల్లించాల్సిన అవసరం లేకుండా ఒప్పందం జరిగింది. దీనిపై కార్మికులు, కార్మిక సంఘాలు హర్షం వ్యక్తం చేస్తున్నారు.

**బాధిత కుటుంబాలకు ఆర్థిక భరోసా..**

సింగరేణి ఉద్యోగులు ఎవరైనా అనుకోని ప్రమాదాల లో మృతి చెంది నప్పుడు వారి కుటుం బాలు తీవ్రమైన మానసిక వేదనతో పాటు, ఆర్థిక ఇబ్బందులను కూడా ఎదుర్కో వాల్సి వస్తుంది. ఇటువంటి సమయంలో ప్రమాద బీమా పథకం వారికి అండగా ఉంటోంది. ఉచిత ప్రమాద బీమా పథకం కింద రెండేండ్ల కాలంలో వివిధ ప్రమాదాల్లో మృతి చెందిన సింగరేణి ఉద్యోగుల కుటుంబాలకు స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా 32 మందికి రూ.28 కోట్లు చెల్లించడం జరిగింది. అలాగే యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండి యా 13 మందికి రూ.13 కోట్లను చెల్లించడం జరిగింది. సాధారణం గా ఇటువంటి బీమా పథకంలో చేరాలంటే ప్రీమియం అమౌంట్ గా ఎంతో కొంత చెల్లించాల్సి ఉంటుంది. కొన్ని సందర్భాల్లో పని చేస్తున్న ప్రదేశాలు, వయస్సును బట్టి పెద్ద మొత్తంలో ప్రీమియం కూడా చెల్లించాల్సి ఉంటుంది. కానీ రాష్ట్ర ప్రభుత్వం తీసుకున్న చొరవ ఫలితంగా ఎటువంటి ప్రీమియం చెల్లింపు లేకుండానే ఉచితంగా ఈ 10 లక్షల రూపాయల సహజ మరణ బీమా పథకాన్ని కూడా బ్యాంకులు అమలు జరుపుతున్నాయి. పొరుగు సేవల సిబ్బందికీ రూ.40 లక్షల ప్రమాద బీమా అంద జేస్తున్నారు. సింగరేణిలో దాదాపు 30 వేల మంది పొరుగు సేవల సిబ్బంది పనిచేస్తు న్నారు. అలాగే విశ్రాంత సింగరేణి ఉద్యోగు లకూ కూడా ఉచిత ప్రమాద బీమా అందిస్తున్నారు.

**రెండు కుటుంబాలకు చెక్కుల అందజేత**

ప్రమాదంలో మృతి చెందిన సింగరేణికి చెందిన రెండు కుటుంబాలకు ఉచిత ప్రమాద బీమా పథకం కింద రూ. 1.25 కోట్ల చెక్కులను ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క అదివారం అందజేశారు. కారుణ్య నియామకం ద్వారా ఉద్యోగంలో చేరిన 18 నెలలకే రోడ్డు ప్రమాదంలో మృతి చెందిన సంతోష్, అలాగే ప్రమాద వశాత్తు మృతి చెందిన రంజిత్ కుమార్ కుటుంబాలు లబ్ది పొందాయి. సంపాదించే ఇంటి పెద్దలు మరణించడంతో దిక్కులేని స్థితిలో ఉన్న తమకు సంస్థ ప్రారంభించిన ఉచిత బీమా ఎంతగానో ఉపయోగ పడిందని వారు పేర్కొన్నారు.

# కాంగ్రెస్ లిప్రభుత్వం తోనే పేదల సొంతింటి కల సహకారం కాంగ్రెస్ మండల అధ్యక్షుడు నత్తి దశరథ్



**చౌటకూర్//వాస్తవ తెలంగాణ న్యూస్ కృష్ణ కాంత్ ప్రతినిధి జూన్ 1** ఇందిరమ్మ ఇళ్ల పథకంతో పేదల సొంతింటి కల సహకారం అవుతుందని చౌటకూర్ కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు నత్తి దశరథ్ అన్నారు సోమవారం సంగారెడ్డి జిల్లా చౌటకూర్ మండలం పరిధిలోని కొర్పోల్ గ్రామంలో ఇందిరమ్మ ఇళ్ల గృహప్రవేశ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులతో కలిసి



ప్రారంభించారు ఆయన మాట్లాడుతూ ఇందిరమ్మ పథకం కింద మండలంలో చాలా గ్రామంలో ఇందిరమ్మ ఇల్లు పూర్తి అయ్యాయని మరికొన్ని ప్రారంభ దశలో ఉన్నాయని తెలిపారు రెండో విడత కూడా త్వరలో వస్తున్నాయని అందోల్ నియోజకవర్గానికి మరో 2000 ఇండ్లు త్వరలో రాబోతున్నాయని ఆయన తెలిపారు కార్యక్రమంలో ఆత్మ కమిటీ చైర్మన్ మల్లారెడ్డి గ్రామ సర్పంచ్ సునీత ప్రవీణ్ రెడ్డి ఎంపీడీవో శంకర్ గ్రామ కార్యదర్శి ఈశ్వర్ గౌడ్ లింగారెడ్డి బాలన్న మండల యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు సుధాకర్ తదితరులు పాల్గొన్నారు



# భూ తగాదాతో చౌటకూర్లో ఉరి వేసుకుని వ్యక్తి ఆత్మహత్య మృతుడి జేబులో సుసైడ్ నోట్





**చౌటకూర్//వాస్తవ తెలంగాణ న్యూస్ కృష్ణ కాంత్ ప్రతినిధి జూన్ 1** భూ తగాదాతో ఓ వ్యక్తి ఉరి వేసుకుని ఆత్మహత్యకు పాల్పడిన సంఘటన మండల కేంద్రమైన చౌటకూర్లో జరిగిం ది. గ్రామానికి చెందిన పంతులు శ్రీశైలం 1991లో అదే గ్రామానికి చెందిన బుర్కల రాఘవులు వద్ద సర్వే నంబరు 6లో 6 గుంటల పట్టా భూమిని సాదా బైనామా (తెల్లకాగితం) పై కొనుగోలు చేశాడు. ఆ భూమి గ్రామానికి అనుకుని ఉండటంతో పంతులు శ్రీశైలం ఇంటిని నిర్మించుకుని, పంచాయతీ రికార్డుల్లో నమోదు చేయించుకున్నాడు. అయితే, సాదా బైనామాపై కొనుగోలు చేసిన భూమిని శ్రీశైలం తన పేరున మార్చుకోలేదు. అనంతరం బుర్కల రాఘవులు మృతి చెందగా, ఆయన కుమారులు ఆ భూమి తమదని, తమ తల్లీ పేరున రికార్డుల్లో నమోదై ఉన్నదని, ఖాళీ చేయాలంటూ పలు మార్లు హెచ్చరిస్తూ, గొడవలకు పాల్పడ్డారు. ఈ క్రమంలో ఆదివారం పెద్దల సమక్షంలో పంచాయతీ నిర్వహించగా, శ్రీశైలం కుమారులు పంతులు గణేష్, రాజులు హాజరై తమ తండ్రి 36 ఏళ్ల క్రితం ఆ భూమిని కొనుగోలు చేశారని వాదించారు. న్యాయంగా శ్రీశైలంకే ఆ భూమి దక్కుతుందని పెద్దలు చెప్పినప్పటికీ, బుర్కల రాఘవులు కుమారులు వినకపోవడంతో మొండికేశారు. కష్టపడి కొనుగోలు చేసిన భూమి తనకు దక్కకుం డా పోతుందని కలత చెందిన పంతులు శ్రీశైలం ఆదివారం ఉదయం ఇంటి నుండి వెళ్లిపోయాడు. మధ్యాహ్నం కావస్తున్నప్పటికీ, ఎంతకు తిరికి రాకపోవడంతో బంధువులు, వ్యవసాయ పొలాల వద్ద వెతికారు. సోమవారం ఉదయం వ్యవసాయ పొలాల వద్ద వెతుకుతుండగా, గ్రామానికి చెందిన పల్నాటి హరిశంకర్ గౌడ్ వ్యవసాయ భూమిలో వేప చెట్టుకు ఉరి వేసుకుని ఆత్మహత్యకు పాల్పడి మృతి చెందాడు. కుటుంబ సభ్యులు సంఘటనా స్థలానికి చేరుకుని బోరున విలపించారు. కాగా, ఘటనా స్థలాన్ని తహసీల్దార్ నామాల కిష్టయ్య, రెవెన్యూ గిర్దావర్ ప్రమోద్ కుమార్, పుల్కల్ ఎస్ఐ నల్లా విశ్వజన్లు సందర్శించారు. మృతదేహానికి పంచనామా నిర్వహించి, పోస్టుమార్టానికి సంగారెడ్డికి ప్రభుత్వ జనరల్ ఆసుపత్రికి తరలించారు. కాగా, ఇరు కుటుంబాల మధ్య ఘర్షణ తలెత కుండా గ్రామంలో పోలీసు పికెటింగ్ ఏర్పాటు చేశారు. మృతుడు పంతులు శ్రీశైలం జేబులో సుసైడ్ నోట్ లభ్యమైం ది. జేబులో దొరికిన సుసైడ్ నోట్ను ఎస్ఐ నల్లా విశ్వజన్ స్వాధీనం చేసుకున్నాడు. ఈ మేరకు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నారు.

# చెత్తను ఇళ్ల వద్దనే వర్గీకరించండి - వీడియో కాన్ఫరెన్స్లో కలెక్టర్ ప్రతీక్ జైన్







**చౌటకూర్//వాస్తవ తెలంగాణ న్యూస్ కృష్ణ కాంత్ ప్రతినిధి జూన్ 1** తడి చెత్త–పొడి చెత్తను ఇళ్ల వద్దనే వర్గీకరించాలని జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్ అన్నారు. సోమవారం సర్పంచులు, ఎంపీడీవో, ఎంపీవో, పంచాయతీ కార్యదర్శులతో చౌటకూర్ రైతు వేదికలో నిర్వహించిన వీడియో కాన్ఫరెన్స్లో కలెక్టర్ మాట్లాడుతూ తడి, పొడి చెత్తను వేర్వేరుగా సేకరించాలన్నారు. తడి చెత్తను కంపోస్టుగా వినియోగించడం, పొడి చెత్తను వేరు చేసి శాస్త్రీయ పద్ధతిలో నిర్వహించాలని సూచించారు. గ్రామాలను పరిశుభ్రంగా ఉంచేందుకు ప్రజల్లో అవగాహన కల్పించాల్సిన బాధ్యత సర్పంచులు, పంచాయతీ కార్యదర్శులదేనన్నారు. నిరుపయోగంగా మారిన డంపిం గ్ యార్డులను పూర్తి వినియోగంలోకి తీసుకురావాలని కలెక్టర్ ఆదేశించారు. అన్నీ గ్రామ పంచాయతీలలో తప్పనిసరిగా డంపింగ్ యార్డులను వినియోగంలోకి తీసుకువచ్చి తక్షణమే వర్మీ కంపోస్టు ఎరువులను తయారు చేయాలన్నారు. ఈ వీడియో కాన్ఫరెన్స్లో ఎంపీడీవో శంకర్, ఎంపీవో సువర్ణ, పంచాయతీ కార్యదర్శులు, వివిధ గ్రామాల సర్పంచులు రామచంద్రారెడ్డి, జైపాల్నాయక్, బేగరి రాజు, కొత్తగడి సంధ్యారాణిమల్లికార్జున్నెడ్, చిన్నరోళ్ల పాటి అనసూయరాజశేఖర్, పామెనొల్ల అంజమ్మ, కుమ్మరి నవనీత అశోక్, వార్డు సభ్యులు పాల్గొన్నారు.

